జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 09 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 214 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

న్యూఢిల్లీ,అక్టోబర్8(ప్రజాజ్యోతి): రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2025కు గాను నోబెల్ బహుమతి లభించింది. మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్

మిగతా1 2లో..

## రెండు దగ్గుమందులపై నిషేధం

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,అక్టోబర్8(ప్రజాజ్యోతి): రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది.

మిగతా 2లో..

# బలంగా వాదనలు

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు



బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్తానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది.

- విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు
- సమగ్ర కులగణన, బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు
- జీవోను కొట్టేయాలని పటిషనర్ తరపు లాయర్ వాదన
- తిరస్కరించిన ధర్మాసనం.. ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న
- గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు.. అసెంబ్లీ తీర్మానాలపై ఆరా
- బీసీ రిజర్వేషన్లపై ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు
- కూనంనేని, ఆర్ కృష్ణయ్య, ఇందిరా శోభన్‌ల దాఖలు
- నేటి తీర్పు ఎలా ఉంటుందోనని తీవ్ర ఉత్కంఠ

హైదరాబాద్,అక్టోబర్8(ప్రజాజ్యోతి): ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ


మిగతా 2లో..

### హైకోర్టులో ప్రభుత్వం బలమైన వాదనలు

కేసు ఖచ్చితంగా గెలుస్తామని మహేశ్ గౌడ్ ధీమా

హైదరాబాద్,అక్టోబర్8(ప్రజాజ్యోతి): తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ నేటికి వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారమే నామినేషన్ పక్రియ కొనసాగుతుందన్నారు. గురువారం ఉదయం నుంచి

మిగతా 2లో..



## స్థానిక ఎన్నికలకు నేడు..
# నోటిఫికేషన్

హైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు

### అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు

హైదరాబాద్,అక్టోబర్8(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు

మిగతా 2లో..


## జాతీయ భద్రతలో రాజీపడ్డ
# కాంగ్రెస్

ముంబై దాడులకు ఎందుకు
## ప్రతీకారం తీర్చుకోలేదు

- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ
- ముంబైలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం
- అత్యాధునిక ఎయిర్‌పోర్టుకు ప్రధాని ప్రారంభం
- రూ.19,650 కోట్లతో అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో నిర్మాణం

ముంబై,అక్టోబర్8(ప్రజాజ్యోతి): 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు. ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము

మిగతా 2లో..



## లక్షణంగా లక్షాపాతిక

- బంగారం ధర దూకుడు
- రోజురోజుకు సరికొత్త రికార్డు
- తాజాగా రూ. 1.25 లక్షలకు చేరిక



హైదరాబాద్,అక్టోబర్8(ప్రజాజ్యోతి): ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలు కొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు

మిగతా 12లో..

# మయన్మార్‌లో తీవ్ర విషాదం

బౌద్ధ ఉత్సవంపై బాంబులతో దాడి

24 మంది మృత్యువాత.. 47మందికి తీవ్ర గాయాలు



న్యూఢిల్లీ,అక్టోబర్8(ప్రజాజ్యోతి): మయన్మార్‌లో విషాదం చోటుచేసుకుంది. బౌద్ధ ఉత్సవంపై పారాగ్లైడర్ బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది మృతి ప్రాణాలు కోల్పోయారు. 47 మంది గాయపడ్డారు. గుమిగూడిన జనంపై రెండు బాంబులు వేయడంతో 24 మంది చనిపోయారని జుంటా వ్యతిరేక పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన స్థానిక అధికారి తెలిపారు. 47 మంది గాయపడ్డారని చెప్పారు. బౌద్ధ మూలాలతో కూడిన జాతీయ సెలవుదినం అయిన థాడింగ్యుట్ పండుగ కోసం సోమవారం సాయంత్రం చాంగ్ యు టౌన్‌షిప్‌లో సుమారు 100 మంది గుమిగూడి ఉండగా ఈ దాడి జరిగింది. థాడింగ్యుట్ పండుగను లైట్ల

మిగతా 12లో..

## భారత్ నిర్ణయాలను శాసించలేం

- ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం
- రష్యా చమురుతో భారత్ ఆర్థిక వృద్ధికి కారణం కాదు
- ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ వెల్లడి

న్యూయార్క్, అక్టోబర్8(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది.

మిగతా 12లో..

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం హామీ

దీపావళి వరకు బంద్ వాయిదా వేసిన విద్యాసంస్థలు

హైదరాబాద్, అక్టోబర్8(ప్రజాజ్యోతి): ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ప్రభుత్వం ఇచ్చిన హామీతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసుకుంది. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని సమాఖ్య ప్రతినిధులు కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం వారు సమావేశమై

మిగతా 12లో..

# కుదిరిన సయోధ్య..

- కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ
- టీపీసీసీ చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని మహేశ్ గౌడ్ సూచన



హైదరాబాద్,అక్టోబర్8(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ

మిగతా 12లో..

## గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు

2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి

గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష

హైదరాబాద్,అక్టోబర్8(ప్రజాజ్యోతి): గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ

మిగతా 12లో..

# సంపాదకీయం

## పాక్ నయవంచక విధానాలు !

ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు చాబహార్‌ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్‌కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అందించవచ్చు. ఈ చర్యల ద్వారా పాకిస్తాన్తన రక్షణ ఒప్పందాలను మెరుగు పరుచుకోవచ్చు. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుంది. భారత్‌తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ చర్యలు ఇరాన్‌కు కూడా ప్రమాదకరమే. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుంది. అమెరికా, పాక్ బందంపై భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ట్రంప్ ఇప్పుడు భారత్‌ను ఇబ్బంది పెట్టే ఏ చర్యను కూడా వదలడం లేదు. నిజానికి పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించింది. బలూచిస్తాన్‌లో గ్వాదర్ పోర్టును నిర్మించింది. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్ పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కలిసి పస్నీ ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైంది. ఇది భారత్ ఇరాన్‌లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉంది. చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోంది. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదను అమెరికాకు తరలించవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు.

ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్‌వేగా మారుతుంది. సెప్టెంబర్ 8న పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్స్‌తో 500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్‌మెంట్‌ను మిస్సోరీకి చెందిన జా స్ట్రాటజిక్ మెటల్స్‌కి ఎగుమతి చేసింది. అమెరికాను మచ్చిక చేసుకుని భారత్‌పై పగతీర్చుకోవడానికి పాక్ వెనకాడకపోవచ్చు. ఆ దేశ రక్షణమంత్రి, ఆర్మీ చీఫ్‌లు అడపాదడపా చేస్తున్న వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిందే.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్



మొదటిపేజీ తరువాయి..

పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు.
ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోదని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు. అత్యాధునిక నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ఫేజ్-1 అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో మధ్య పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో రూ.19,650 కోట్లతో దీనిని నిర్మించారు. దీని వార్షిక ప్రయాణికుల సామర్థ్యం 9 కోట్లు. హెవీ కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండనుంది. ముంబై మెట్రో పాలిటన్ ప్రాంతంలో ఇది రెండో అంతర్జాతీయ విమానాశ్రయం. ఛత్రపతి శివాజీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్‌లో రద్దీని దృష్టిలో పెట్టుకుని బహుళ విమానాశ్రయ వ్యవస్థ ద్వారా గ్లోబల్ సిటీస్‌లో ముంబై ప్రతిష్టను మరింత పెంచే లక్ష్యంతో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. కాగా, ముంబై మెట్రో లైన్-3కి చెందిన ఫేజ్ 2బిను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. అచార్య అత్రే చౌక్ (ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మనల్ దగ్గర) నుంచి కఫే పెరేడ్ వరకూ ప్రయాణం సాగించే ఈ నిర్మాణానికి రూ.12,200 కోట్లు ఖర్చు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ముంబై వన్ యాప్‌ను కూడా ప్రారంభించారు. తద్వారా ప్రయాణికుల పలు ప్రయోజనాలు పొందవచ్చు. నైపుణ్యం, ఉపాధి, వ్యవస్థాపకత, ఆవిష్కరణ శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో షార్ట్-టర్మ్-ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే ముంబయి ఎయిర్‌పోర్టు పై భారాన్ని తగ్గించేందుకు గాను ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. సరికొత్త ఆకారంతోపాటు లగ్జరీ సదుపాయాలతో భవిష్యత్తు తరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించారు.
ముంబయితోపాటు పుణె, కొంకణ్ ప్రాంతాలకు వాణిజ్య, పర్యాటకానికి మరింత ఊతం ఇస్తుందని అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముంబయి దక్షిణానికి 37 కి.మీ దూరంలో ఉన్న ఉల్వేలో ఈ విమానాశ్రయం నిర్మించారు. పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ ప్రాజెక్టును చేపట్టారు. రూ.19,650 కోట్లతో ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేశారు. ప్రస్తుతం ఒక టెర్మినల్ అందుబాటులోకి రాగా... ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి నాలుగు టెర్మినళ్లు ఉండనున్నాయి. 1160 హెక్టార్లలో ఈ విమానాశ్రయం విస్తరించి ఉంది. రన్‌వే పొడవు 3700 మీటర్లు. ఇలాంటివి రెండు రన్‌వేలు ఉన్నాయి. లోటస్ ఆకారంలో ఉన్న ఈ విమానాశ్రయం.. భవిష్యత్తు తరాల ఆలోచనలకు అనుగుణంగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ డిజైన్‌కు బ్రిటిష్ అర్కిటెక్చరల్ సంస్థ జహా హదీద్ రూపకల్పన చేసింది. ప్రారంభంలో ఏటా 2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించనుండగా.. ప్రాజెక్టు మొత్తం పూర్తయితే ఏడాదికి 9 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉంటుందని అంచనా. ప్రస్తుత వార్షిక కార్గో సామర్థ్యం 0.5 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండగా.. రానున్న రోజుల్లో 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు కార్గో సేవలు అందించేలా నిర్మిస్తున్నారు. ప్రముఖుల కోసం లాంజ్‌లు, చిన్నారుల కోసం ప్రత్యేక జోన్లు, డిజిటల్ తెరలు, ప్రయాణికుల స్వల్పకాలిక విడిది కోసం ఎయిర్‌పోర్టులోపల ఓ హోటల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో సిఎం ఫడ్నవీస్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బలంగా వాదనలు

మొదటిపేజీ తరువాయి..

సముద్రాల రమేశ్, బు÷-టటెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరపు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జనాభా ఆధారం అంటున్నారని, ఎస్సీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్సీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరపు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరపున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజాసంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు. శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలలపాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన సభలు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా? ఆర్టికల్ 200ను గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారు. వారు నిర్ణయం తీసుకోకపోవడంతో వ్యవస్థ స్తంభించిపోతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. వారి చర్యల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోతున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులున్నాయని అభిషేక్ సింగ్ వాదించారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదు. సమగ్ర అధ్యయనం తర్వాతే బీసీ బిల్లు చేశారు, జీవో తెచ్చారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబరు 9పై నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి వాదనలు సమర్పిస్తాం అని సింఘ్వీ కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు గురువారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ను సవాలు చేస్తూ బి. మాధవరెడ్డి, సముద్రాల రమేశ్‌లు పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. మంగళవారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు ఈ పిటిషన్‌లు వేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ వాయిదా పడింది. అయితే విచారణ ప్రారంభమైన కాసేపటికే వాయిదా వేస్తూ ధర్మాసనం ప్రకటించింది. మధ్యాహ్నం 12.30 గంటలకు వాయిదా వేసింది హైకోర్టు. తొలుత విచారణ ప్రారంభమవగానే.. రిజర్వేషన్లపై ప్రస్తుత పరిస్థితి ఏంటని ప్రశ్నించింది హైకోర్టు. సుప్రీంకోర్టులో జరిగిన విచారణపైనా హైకోర్టు ధర్మాసనం ఆరా తీసింది. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని పేర్కొన్న ధర్మాసనం.. విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. కాగా, బీసీ రిజర్వేషన్లపై 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి మధ్యాహ్నం హైకోర్టు విచారించింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. కాగా, బీసీ రిజర్వేషన్లపై అంశంపై తెలంగాణ హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో అని తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపనుంది. హైకోర్టు నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికల భవితవ్యం తేలనుంది. సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం.. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి అవకాశం లేదు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం రిజర్వేషన్లు 67 శాతానికి పెరిగాయి. బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించింది ప్రభుత్వం. హైకోర్టు ఒకవేళ ఈ జీవోను కొట్టివేస్తే స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడే అవకాశం ఉంది.

# స్థానిక ఎన్నికలకు నేడు.. నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..

వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరపు



న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు. వీటికి అక్టోబర్ 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మొదటి విడత జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.

## రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి చేసినందుకు గాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీలకు నోబెల్ బహుమతిని అందించనున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది. వీరు కొత్త రకం మాలిక్యూలర్ ఆర్కిటెక్చర్ అభివృద్ధి చేసినట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. గతేడాది కూడా



రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి లభించింది. ప్రొటీన్లపై విశేష పరిశోధనలు చేసిన డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ జంపర్‌లు ఈ పురస్కారం అందుకున్నారు. కాగా, ఈ ఏడాది ఇప్పటికే వైద్య శాస్త్రంలో బ్రంకోవ్, ఫ్రెడ్ రామ్స్‌డెల్, డాక్టర్ షికోమ్ సకాగుచీకి నోబెల్ బహుమతి ఎంపికయ్యారు. అలానే భౌతిక శాస్త్రంలో జాన్ క్లార్క్, జాన్ ఎం మార్టినిస్, మైఖేల్ హెచ్ డెవొరెట్‌ను నోబెల్ కమిటీ ప్రకటించింది. గురువారం సాహిత్యం, శుక్రవారం శాంతి బహుమతి, అక్టోబర్ 13న అర్థశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్న వారి పేర్లను ప్రకటిస్తారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను అందజేస్తారు.

## రెండు దగ్గుమందులపై నిషేధం

మొదటిపేజీ తరువాయి..

ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల ఔషధాలుగా పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గు మందు వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణించి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలో తయారు చేసిన కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించబడింది.

## హైకోర్టులో ప్రభుత్వం బలమైన వాదనలు

మొదటిపేజీ తరువాయి..

జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల కేసు కచ్చితంగా గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దాదాపు 90 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో కుల సర్వే జరిగిందని, బీసీల నోటి ముద్దను భాజపా లాగే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీసీల బిల్లుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసన

హైదరాబాద్,అక్టోబర్8(ప్రజాజ్యోతి): భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్. గవాయిపై జరిగిన దాడికి నిరసనగా తెలంగాణ సచివాలయంలో ఆగ్రహావేశం వ్యక్తమైంది. సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని జస్టిస్ గవాయి జిందాబాద్', దళితులపై దాడులు ఆపాలి,

న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. సి.జె.ఐ. బిఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం, చట్ట వ్యవస్థ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం నేతలు మాట్లాడుతూ .. బిఆర్. గవాయి దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తి. ఆయనపై దాడి జరగడం అంటే న్యాయవ్యవస్థ, సామాజిక సమానత్వం మీద దాడి చేసినట్లే. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చ అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి పంపిణీ

### పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ





**మంచిర్యాల, 8, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు ఆదేశానుసారం మంచిర్యాల నియోజకవర్గం హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ బుధవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి, ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ బాకీ కార్డు నిజం, కాంగ్రెస్ గ్యారంటీలు అబద్ధం అని అన్నారు. ప్రజలందరూ నిజం వైపు నిలబడి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ గెలవాలి అని, మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, పెద్దంపేట మాజీ ఎంపీటీసీ జాడి వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉష హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం రోగులపై విపరీత బిల్లుల మోత!







**ఆసిఫాబాద్,కొమురం భీమ్ జిల్లా అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్) :** ఆసిఫాబాద్‌లోని ఉష హాస్పిటల్ పై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. చిన్న వ్యాధులకే లక్షల్లో బిల్లులు వసూలు చేస్తున్నారని, డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగులు సరైన చికిత్స పొందక ముందే, హాస్పిటల్ యాజమాన్యం "అడ్వాన్స్ బిల్" పేరుతో భారీ మొత్తాలు వసూలు చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డాక్టర్లు సమయానికి చూడకపోవడం, తగినంత సిబ్బంది లేకపోవడం, అవసరంలేని పరీక్షల పేరుతో అదనపు చార్జీలు వేయడం రోజువారీ వ్యవహారమైందని ప్రజలు చెబుతున్నారు. సంబంధిత వైద్యాధికారులు ఈ హాస్పిటల్‌పై విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని, రోగుల ప్రాణాలతో ఆటలాడే ఈ నిర్లక్ష్య వైఖరిని అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆసిఫాబాద్ పట్టణంలో అనుమతు లేని భవనాలు

**- మామూళ్ల మత్తులో అధికారుల ?**
**- అనుమతులు లేని భవనాల (బిల్డింగ్స్) యజమాన్యులపై చర్యలు తీసుకోవాలి**




**కొమరం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 ప్రజాజ్యోతి :** అభివృద్ధిలో ఆమడ దూరంలో ఆసిఫాబాద్ పట్టణం అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు పట్టణ అభివృద్ధి ప్రణాళికలపై ఏమాత్రం పట్టించుకోని అధికారులు ఆసిఫాబాద్ పట్టణంలో అక్రమ భవన నిర్మాణాలకు అక్రమ అనుమతులు కొన్ని అయితే అనుమతులు లేని భవనాలనపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తెరలేపిన వైనం అనుమతులు లేని భవనాల్లో అక్రమ దందా అనుమతి లేని వ్యాపారం చేస్తూ కోట్లల్లో లక్షల్లో వ్యాపారం చేస్తున్న ఇందుకు సంబంధించిన పర్యవేక్షణ అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి? అధికారుల్లో కొందరు అక్రమ ధన అర్జనే దే యంగా ఉన్నతాధికారులకు ముడుపులు చెల్లిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అందిన కాడికి దోచుకుంటూ దోచుపెడుతున్న పట్టణ పరిపాలన అధికారులపై ప్రభుత్వం వెంటనే వారిపై చర్యలు చేపడుతూ ఆసిఫాబాద్ పట్టణంలో అక్రమ భవనాలు లేకుండా అవినీతి అంధకారం లేకుండా పట్టణాన్ని అభివృద్ధి పరిచే విధంగా చూడాలని కోరిన స్థానిక ప్రజలు

## కేరమేరి సెక్రటరీ గణేష్ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**- ఫోన్ చేసినా స్పందనలేదని ఆరోపణలు**




**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ అక్టోబర్ 8 :** కేరమేరి మండలంలోని పంచాయతీ సెక్రటరీ గణేష్ పనితీరు పై స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, కార్యాలయంలో హాజరు లోపం, అభివృద్ధి పనుల్లో జాప్యం ః ఇలా అన్ని వైపులా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్థుల ప్రకారం ః ప్రజలు ఎన్ని సార్లు ఫోన్ చేసినా సెక్రటరీ గణేష్ స్పందించడం లేదన్నారు. "ప్రజలు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడమే లేదు.. అవసరం కోసం ఆఫీసుకెల్లినా తిప్పికొడతాడు" అని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఉపాధి హామీ, పింఛన్, హౌసింగ్ పథకాల విషయంలో కూడా సమయానికి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. "ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే, సెక్రటరీ మాత్రం తన బాధ్యతను నిర్లక్ష్యం చేస్తున్నాడు. ఇలాంటి అధికారుల నిర్లక్ష్యం ప్రజా సేవకు అవమానం" అని ప్రజలు తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి, సెక్రటరీ గణేష్ పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## బుద్ధుడు,బాబాసాహెబ్ చూపిన మార్గంలో నడవాలి



**వాంకిడి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ తథాగత్ గౌతమ బుద్ధుడు మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన జ్ఞాన మార్గంలో నడవాలని, తద్వారా తమ జీవితాల్లో వెలుగు నింపుకోవాలని బాబాసాహెబ్ స్థాపించిన సమతా సైనిక దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి లు అన్నారు. మంగళవారం రాత్రి వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన బౌద్ధుల పండుగ 34వ వర్ష వాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. జేత్వాన్ బుద్ధ విహార్ లో గత మూడు నెలలుగా బౌద్ధ గ్రంథం బుద్ధ అండ్ ఈస్ దమ్మ ప్రబోధన కార్యక్రమంలో ఎంతో జ్ఞానాన్ని బౌద్ధ గురు బంతే భరద్వాజ్ ఆధ్వర్యంలో అందించడం జరిగిందని, అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ మీ ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకోవాల్సిన అవసరం ఉందని వారన్నారు. మహారాష్ట్ర సరిహద్దులో వాంకిడి మండల ఉండడంతో ఇక్కడి బహుజనుల్లో బుద్ధిజం, అంబేద్కర్ ఇజం కొట్టి వచ్చినట్లు కనబడుతుందని వీరంతా దక్షిణ తెలంగాణకు ఆదర్శం కావాలని వారన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బొగ్గు గనులు మరియు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాతోపాటు హాజరు కావాల్సి ఉండగా అత్యవసర పనుల వల్ల హాజరు కాలేకపోయారని వారు తెలిపారు. మంత్రిగారు హాజరు లేకపోయినా వాంకిడి మండల బౌద్ధ బాంధవులకు ఆయన పంపించిన సందేశాన్ని స్క్రీన్‌పై చూపించడం జరిగింది.

**బుద్ధుడు,అంబేద్కర్‌లకు ఘన నివాళులు అర్పించిన బహుజన నాయకులు** - మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో మంగళవారం రాత్రి నిర్వహించిన బౌద్ధుల పండగ 34వ వర్ష వాస్ కార్యక్రమానికి హాజరైన బహుజన నాయకులు నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రవీందర్, సమతా సైనిక దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,లక్ష్మణ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ గాదె అవినాష్, భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఆర్య కటిక సంఘం జిల్లా అధ్యక్షులు జమాల్ పూరి సుధాకర్ , బంజారి సంఘం నాయకులు దీపక్ ముండే, పలువురు ఇద్దరు నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరవ బుద్ధుని చిత్రపటానికి, భారత రాజ్యాంగ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దీప ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో, బౌద్ధ సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దర్గే రాజేశ్వర్ ఉప్రే,సమాజ్ క్రాంతి ఆగాడి జిల్లా అధ్యక్షులు దుర్గం తిరుపతి, అంబేద్కర్ సంఘం కార్యదర్శులు రోషన్ ,ఉప్రే ,ప్రతాప్ రాంటికే, ఉపాధ్యక్షుడు శ్యామ్ రావు దొందుజి ,దుర్గ బలవంత్ ఉప్రే,సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దీపక్ కొయ్యల మహేష్, నాయకులు రమేష్ మనోజ్ విట్టల్, రమాబాయి మహిళా మండలి నాయకులు మండల మహిళలు పాల్గొన్నారు.





## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించాలి



**మంచిర్యాల, 8, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** దేశ అత్యున్నత మైన న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చెయ్యడానికి సిద్ధపడటం సరి కాదని ఈ దాడిని ఖండించాలని, దాన్ని సనాతనం తో ముడిపెట్టడం దివాలు కోరు రాజకీయమని వెంటనే అతనిని నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చెయ్యాలని వివిధ బీసీ ఎస్సీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల పట్టణం లో బుధవారం ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ బీసీ ఎస్సీ సంఘాల నాయకులు మాట్లాడారు. సనాతన దర్మం పేరిట హింసను ప్రోత్సహిస్తే ధర్మం కూడా ఒప్పుకోదని, సనాతన దర్మం పేరిట దాడులు, బెదిరింపులు బీజేపీ అధికారంలోకి వచ్చాక పెరిగాయని, సనాతన దర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని కావున సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కోట్లాది హిందువులు ఆరాధించే సమ్మక్క సారలమ్మలను కించపరుస్తూ మాట్లాడి, హిందూ మతాన్ని కించపర్చిన చిన్నజీయర్ ను ఏమనలేదని, కారణం ఆయన ఆధిపత్య కులానికి చెందిన వాడు కావడమేనని అన్నారు. ఒక దళిత బిడ్డ ఉన్నత స్థానంలో కూర్చోవడం సహించలేని ఆధిపత్య కుల దురహంకారమే ఆ రాకేష్ కిషోర్‌ను ఆ దుశ్చర్యకు ఉసిగొలిపిందన్న సత్యం అందరికీ అర్థమవుతుందని, మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది న్యాయమూర్తి పై జరిగిన దాడి కాదని రాజ్యాంగం పై జరిగిన దాడని అన్నారు .ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, బీసీ మేధావుల ఫోరం ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ రామోజీ కొండయ్య, బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు రంగు రాజేశం, తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం, వివిధ ప్రజా సంఘాల నాయకులు మాడిశెట్టి సత్యనారాయణ, మొగిలి లక్ష్మణ్, కైలాసం షబ్బీర్ పాషా, రాహుఫ్, పొనగంటి యోసేపు, రామ్ సాగర్, ఎడ్ల కిష్టయ్య, సూరమళ్ళ రామచందర్, నాగమల్ల ప్రకాష్, జైపాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.


## గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు లాభాల వాటా విషయంలో అన్యాయం చేశాయి

**- తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**



**మంచిర్యాల, 8, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణిలో ఉన్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు లాభాల వాటా విషయంలో మోసం చేశాయని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఆరోపించారు. కార్మికులకు ఈ సంఘాలు చేసిన అన్యాయాన్ని, మోసాన్ని వివరిస్తూ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కే-7 గనిలో బుధవారం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అదితులుగా కేతిరెడ్డి యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్‌లు హాజరు అయ్యారు. ప్రతి ఒక్క కార్మికుడి దగ్గరికి వెళ్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణి కార్మికులకు చేసిన మంచి పనులను వివరిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి పండుగ ఎంత గొప్పగా ఉండేదో కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కార్మికులకు ఇచ్చినటువంటి లాభాల వాటాలు ఎంత గొప్పగా ఉండేదో, ఆనాడు బావుల మీద ఒక పండుగ వాతావరణం కనిపించేది కార్మికులకు వివరించారు . కానీ ఇప్పుడున్న ప్రభుత్వం, ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్న సర్కార్ సంఘాలు అయిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు లాభాల వాటా విషయంలో చేసిన అన్యాయాన్ని మోసాన్ని, అలాగే వారు సింగరేణి కార్మికులు అనేక హామీలు ఇచ్చి గెలిచి కార్మికులు ఒక్క హామీని నెరవేర్చకుండా ఈ రెండు సంఘాలు విఫలమయ్యాని ఆరోపించారు .వీటిని కార్మికులకు వివరిస్తూ కార్మికులతో యూనియన్ కు చందాను చేపివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పానుగంటి సత్తయ్య సెంట్రల్ జాయింట్ సెక్రటరీ, సెంట్రల్ సెంట్రల్ నాయకులు పెట్టం లక్ష్మణ్, వెంగల కుమారస్వామి బ్రాంచ్ సెక్రటరీ, తొంగల రమేష్ బ్రాంచ్ సెక్రటరీ, చిలుకూరి జగదీష్ కుమార్ ఏరియా ట్రెజరర్, మల్లికార్జున్, రవీందర్, ఆర్గనైజర్ సెక్రటరీ,బిరుదు శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ మరియు బానోత్ రాజు నాయక్ పిట్ సెక్రటరీ, పదం శ్రీనివాస్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ, గంధం గురుమూర్తి,బండారి వంశీకృష్ణ, వెంకటేష్, సంపత్ పిట్ కమిటీ నాయకులు , యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది



**మంచిర్యాల, 8, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కూడా దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్ అన్నారు. రామ గుండం-1 ప్రాంతాన్ని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కమర్షియల్ మేనేజర్ శ్రీమతి ఇతి పాండే, సీనియర్ డీసీఎం శ్రీమతి శిఫాలి, సింగరేణి ఆర్ జి -1 ప్రాంత జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, క్వాలిటీ జనరల్ మేనేజర్ సౌజయ్ మజుందార్, రైల్వే శాఖ అధికారుల బృందం పాల్గొన్నారు. అధికారులు రామగుండం -1 ప్రాంతంలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు , బొగ్గు క్రషింగ్ యూనిట్లు, లోడింగ్ పాయింట్లను సందర్శించి వాటి కార్యకలాపాలను సమీక్షించారు. బొగ్గు రవాణా సదుపాయాలు, రైల్వే లింకేజ్ వ్యవస్థలు, లోడింగ్ ప్రక్రియల పర్యవేక్షణపై సమగ్రంగా ఆరా తీశారు. రైల్వే బోగీల సమర్థ వినియోగం, సమయానికి రవాణా, లోడింగ్ పాయింట్ల వద్ద నిర్వహణ ప్రమాణాలు వంటి అంశాలపై చర్చించారు. సందర్శన అనంతరం అధికారులు సీపీహెచ్ ప్రాంగణం లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కృషిని వారు అభినందించారు. పచ్చదనాన్ని విస్తరించడం, గ్రీన్ కారిడార్ల అభివృద్ధి, దూళి నియంత్రణ చర్యల్లో సింగరేణి ప్రదర్శిస్తున్న కట్టుదిట్టమైన ప్రయత్నాలు ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఈ డి.బి.వెంకన్న జాదవ్ మాట్లాడుతూ, "సింగరేణి బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కూడా దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, ప్రతి ప్లాంట్ వద్ద పచ్చదనం పెంపు, సమర్థవంతమైన దూళి నియంత్రణ చర్యలు, శుభ్రత నిర్వహణతో సింగరేణి సంస్థ అన్ని రంగాలలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అలాగే రైల్వే అధికారిణి శ్రీమతి ఇతి పాండే మాట్లాడుతూ, "సింగరేణి సంస్థతో రైల్వే శాఖకు ఉన్న సమన్వయం మరింత బలోపేతం చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు, లోడింగ్ సామర్థ్యాలు మరింత మెరుగవుతాయి" అని తెలిపారు. సందర్శన కార్యక్రమంలో ఆర్ జి -1 ప్రాంతంలోని ఇంజినీరింగ్, పర్యావరణ, రవాణా, ఉత్పత్తి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక వారసులకు వెంటనే పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు**



**మంచిర్యాల, 8, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** కారుణ్య నియామక వారసులకు వెంటనే పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగులు అనారోగ్య కారణం వలన మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయిన కార్మికుల వారసులకు ఇంటర్వ్యూలు అలాగే వైద్య పరీక్షలు అయిపోయి 7 నెలలు గడుస్తున్న యాజమాన్యం ఇప్పటికీ వారికి పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వలేదని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా లు అన్నారు. ఉద్యోగులు అనారోగ్య కారణాల వలన మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయ్యి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నాక వారి వారసులకు ఇంటర్వ్యూలు పూర్తిచేసి వైద్య పరీక్షలు చేసిన యాజమాన్యం నేటి వరకు వారికి పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. అదే కార్మికుడు మెడికల్ ఇన్వాల్యుయేషన్ అయి వారసునికి ఉద్యోగం కావాలని సంవత్సరకాలం లోపు దరఖాస్తు చేసుకోక పోతే ఉద్యోగం ఇవ్వని యాజమాన్యం ఇప్పుడు సంవత్సరకాలం సమీపిస్తున్న వారసులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం ఏం న్యాయమని ప్రశ్నించారు. యాజమాన్యం కేవలం రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ నాయకులతో పోస్టింగ్‌లు ఇప్పించడానికి తస్తర్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. శ్రీరాంపూర్ డివిజన్ లోనే 90 మంది వరకు ఉన్నారని, యాజమాన్యం పోస్టింగ్ లు అందజేయడం లో ఆలస్యం చేయడం వలన ఉద్యోగి అన్ఫిట్ అయి వారసునికి ఉద్యోగం రాక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సెప్టెంబర్ 22వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటించిన రోజు వారసులకు ఉద్యోగ పత్రాలు ఇస్తామని చివరికి ఆ రోజు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి ఉద్యోగుల వారసులకు వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల సన్నద్ధతకు ప్రత్యేక తరగతులు

**- వెనకబడిన విద్యార్థులపై దృష్టి**







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి) :** పదవతరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ప్రత్యేక తరగతుల ప్రణాళికను బుధవారం విడుదల చేశారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం నాలుగు 4.15 నుంచి 5:15 వరకు నిర్వహించాలని పేర్కొన్నారు. విషయాల వారిగా తరగతులు నిర్వహించే విధంగా తాత్కాలిక సమయసారణి అందజేశారు. పదవతరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా ఉపయుక్తం కావాలని సూచించారు. పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోనేలా ఇదివరకే అభ్యాస దీపికను అందించారు. గణితం,భౌతిక, జీవ సాంఘిక శాస్త్రంలో ప్రత్యేకంగా రూపొందించిన ఈ దీపికలు ముఖ్యాంశాలు మననం చేసుకునేలా ఉపయోగపడనున్నాయి. 2022-23, 2023-24 వరస విద్యాసంవత్సరాలలో పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా మొదటి స్థానం కైవసం చేసుకుంది. 2024-25 విద్యాసంవత్సరంలో మొదటి స్థానంలో నిలువకున్నా అడ్వాన్స్ డ్ సప్లమెంటరీ ఫలితాలతో వందశాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న నిర్మల్ వాస్తవ్యుడు కావడంతో మంచి ఫలితాల సాధనకు కసరత్తును ప్రారంభించారు. నిర్మల్ జిల్లాను ఉత్తమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నారు.ఈ విద్యాసంవత్సరం డిసెంబరు వరకు సిలబస్ పూర్తి చేసి పునశ్చరణ చేయడానికి ఉపాధ్యాయులు ప్రణాళిక చేసుకున్నారు. విషయాల వారిగా పాఠ్యాంశం పూర్తికాగానే మూల్యాంకనం చేసి విద్యార్థుల అభ్యసనను విశ్లేషిస్తున్నారు.

**ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు - డిఇవో దర్శనం భోజన్న :** ప్రణాళికతో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ ప్రగతికి దోహదమవుతుందన్నారు. ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేసేలా పర్యవేక్షిస్తామన్నారు.

## సిరి చెల్మలో ఘణంగా కొమరం భీమ్ వర్ధంతి



**ఇచ్చోడ రూరల్, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి) :** ఇచ్చోడ మండలంలోని సిరిచె ల్మ గ్రామంలో ఆదివాసి గిరిజన ప్రజలు మన్యం వీరుడు కొము రం భీమ్ వర్ధంతిని బుదవారం ఘనంగా నిర్వహించారు. కొ మురంభీమ్ విగ్రహాలు, చిత్ర ప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్ర మంలో రాయి సెంటర్ సార్మెడి పేందూర్ సుంగు, ఉప సార్మెడి అర్క సెడ్మ రావ్, కొమురం భీం కమిటీ అధ్యక్షులు కుంరం గణపతి, నైతం మనిక్ రావ్, బైరి లచ్చన్న, సిడాం రాంపల్కు, కోడప రామరావ్, కనక సితారం, చిక్రం లక్ష్మన్, మడావి గంగా రాం, కోట్నక్ సూర్యబాన్, ఆ త్రం బాపూరావు, ఆత్రం యదో రావ్, చిక్రంజంగు, తోడసం భీం రావు, చిక్రం చందు, కుంరంబా రిక్ రావ్, తోడసం అమృత్ రా వ్, చిక్రం అచంత్ రావు, ఆత్రం కిషన్, పేందూర్ సుదాకర్, ఆత్రం నగేష్, తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## – బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్08:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. ఈ సారి వరి కొనుగోళ్ల ప్రక్రియలో ఎవరైనా బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ మీటింగ్ హాల్ లో జిల్లా పౌర సరఫరా శాఖ – సంస్థ ఆధ్వర్యంలో 2025 – 26 వానాకాలం (ఖరీఫ్) వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించింది వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఫ్యాక్స్, పోలీసు, ఆర్టీఓ, మార్కెటింగ్, మెప్మా అధికారులు సమన్వయంతో ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు నిబంధనల మేరకు సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. అయితే సమావేశాల్లో చర్చించేది వేరు.. క్షేత్రస్థాయిలో జరిగేది వేరు అని ఈ సారి మాత్రం గత సీజన్ లో జరిగిన పొరపాట్ల కు తావు ఇవ్వకుండా అధికారులంతా జాగ్రత్తగా ఉండి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సజావు గా కొనసాగించాలన్నారు. గత సీజన్ లో రూ. 460 కోట్ల వరి ధాన్యాన్ని జిల్లా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని, ఈ సీజన్ లో ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆమె చెప్పారు. కొనుగోళ్ల లో నిబంధనలు పాటించకపోతే శాఖా పరమైన చర్యలు ఉంటాయని పునరుద్ఘాటించారు. జిల్లాలోని అన్ని కేంద్రాల పై డిఆర్డిఏ, డిసిఓ పర్యవేక్షణ ఉండాలన్నారు. మండల మానిటరింగ్ కమిటీ రోజూ కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల బాధ్యతలు లేని అధికారులంతా కొనుగోలు కేంద్రాలను పరిశీలించాల్సిందేనని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఈ సారి ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా 110 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా, డ్రై మిషన్, ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్యాడి సెంటర్లను ఎత్తైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. సదస్సులో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ.. ఈ నెల రెండో వారంలో జిల్లాలో వరి కొనుగోళ్లు ప్రారంభం అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదికను బట్టి తెలిసిందని, అంతలోపు కేంద్రాల ఏర్పాటు, వసతి సౌకర్యాలు, గన్నీ సంచుల నిల్వ, అందుబాటులో టార్ఫా లిన్లూ ఉంచుకోవాలన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు. గత సీజన్ లో జిల్లాలో 190 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఈ ఖరీఫ్ సీజన్ లో 312 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని ఆయన తెలిపారు. గత సీజన్ కంటే అదనంగా 112 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే ఆస్కారం ఉందన్నారు. కేంద్రాల నుంచి ధాన్యం బస్తాల నుంచి రైస్ మిల్లులకు చేరవేసేందుకు ఈ సారి ముగ్గురు కాంట్రాక్టర్లు 60 చొప్పున లారీలను అందుబాటులో ఉంచుతారని, ముందుగానే లారీల లిస్టు ఇస్తే ఆర్టీవో అధికారులతో పరిశీలింప చేయిస్తామని ఆయన చెప్పారు. కొనుగోళ్ల లో ముఖ్య భూమిక పోషించే ఏఈఓ లు తమ తమ పరిధిలో హార్వెస్టర్ల తో ఒక సమావేశం నిర్వహించి ఏ ప్రాంతంలో వరి కోతకు వచ్చిందనే వివరాలు తెలుసుకుంటే సమస్య ఉండదని అదనపు కలెక్టర్ సూచించారు. మొత్తానికి రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం విక్రయించి, రైతు ఖాతా లో డబ్బు జమ చేసే ప్రక్రియ ను సజావుగా కొనసాగించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ఆదిత్య, ఆర్డీవో రామచందర్ నాయక్, డి ఆర్ డి ఓ మొగులప్ప, డీ ఎస్పీ నల్లపు లింగయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ సైదులు, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, డీసీఓ, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, ఐకెపి, మెప్మా, ప్యాక్స్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి

# దేవాలయంలో భాగవత ప్రవచనాలు




**మల్దకల్ అక్టోబర్ 08(ప్రజా జ్యోతి డివిజన్):** ప్రముఖ పుణ్యక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఈనెల 8 నుండి 14 వరకు భాగవత ప్రవచనాలు పురాణ ప్రవచనాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పరమాల సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖ ప్రవచనకర్త రాయచూర్ బజ్జి జయ తీర్థ చారి భాగవత ప్రవచనాలను పురాణ ప్రవచనాలను దేవాలయ ఆవరణలోని శ్రీ శేషదాసుల మండపంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ వారం రోజులపాటు భాగవత సప్తహ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలశస్థాపన పుణ్యావాచనం శ్రీ రాముల వారి పూజ తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఉదయం 11:30 సాయంత్రం 6 గంటలకు భాగవత పురాణ ప్రవచనాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి, శేషదాస వంశీయులు ధీరేంద్ర దాస్, పట్వారి అరవిందరావు, మధుసూదనాచారి, రమేష్, రవి, వెంకోబారావు, అశోక్, చంద్రశేఖరరావు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటిసిలో శిక్షణతో విద్యార్థుల భవిష్యతుకు బాట

## – విద్యార్థులకు థియరీ, ప్రాక్టికల్స్‌తో పాటు అత్యాధునిక సాంకేతిక శిక్షణ నందించాలి

## – జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఏ.టి.సి.లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని, విద్యార్థులకు థియరీ, ప్రాక్టికల్ క్లాసులు ఆధునిక యంత్రాలతో ( హై ఎండ్ మిషనరీ ) సమగ్రంగా నిర్వహించాలని, విద్యార్థులకు తాజా సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ప్రభుత్వ ఐ.టి.ఐ. (బాలుర) మరియు (బాలికల) ఆవరణలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏ టీ సీ) ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి బుధవారం సందర్శించారు. ఏ.టి.సి లో ఆధునిక సాంకేతిక శిక్షణ కోర్సుల గురించి కలెక్టర్ కు ప్రిన్సిపాల్ వివరించారు. ప్రిన్సిపల్స్, బోధనా సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు. ఏ.టి.సి లో అందిస్తున్న కోర్సులు దేశీయంగా మాత్రమే కాకుండా విదేశాలలో కూడా అత్యుత్తమ ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులని, అందువల్ల విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలు అందించడం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. తొలుత జిల్లా కేంద్రం బస్టాండ్ సమీపంలోని బాదం రామస్వామి %ఽ% సరోజా దేవి మున్సిపాలిటీ గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియం, మున్సిపాలిటీలో కళా భారతి, భవనాలను కలెక్టర్ పరిశీలించారు. బాదం రామస్వామి %ఽ% సరోజా దేవి మున్సిపాలిటీ గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియం ను పరిశీలించి కావలసిన రిపేర్ ల గురించి తెలుసుకుని సూచనలు చేశారు. కళా భారతి నిర్మాణం ను పరిశీలించి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బాలుర ఐ.టి.ఐ ప్రిన్సిపల్ బి. శాంతయ్య, బాలికల ఐ.టి.ఐ ప్రిన్సిపల్ ఎస్. గోపాల్ నాయక్, ఐ.టి.ఐ / ఏ.టి.సి బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కోర్సులలో స్పాట్ అడ్మిషన్స్

**మహబూబ్ నగర్ అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జడ్చర్ల లోని గిరిజన పురుషుల డిగ్రీ, పీజీ కళాశాలలో ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.పి. నిరీక్షణరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఇంటర్మీడియట్‌లో సైన్స్ బ్యాక్‌గ్రౌండ్‌తో కనీసం 40% మార్కులు సాధించిన పురుష విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఎస్టీ %-% 33, ఎస్సీ %-% 1, ఓసీ %-% 1, అనాథలు %-% 1, వికలాంగులు %-% 1, క్రీడలు %-% 1, అందుబాటులో ఉన్న సీట్లు కలవని వెల్లడించారు. దరఖాస్తు చేసుకొనేందుకు అక్టోబర్ 15 చివరి తేదీ అని ఆయన తెలిపారు. విద్యార్థులు నేరుగా కళాశాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ Website: https://ttwrdcs.ac.in/Nagarkurnool సందర్శించాలని లేదా Phone 7901097703, 996615695 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శ్రావణి

## కుటుంబానికి ఇన్సూరెన్స్ కంపెనీ ఆర్థికసహాయం అందజేత



**గద్వాల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శ్రావణి తల్లిదండ్రులకు ఐదు లక్షల భీమా చెక్కును జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అందజేశారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన కానిస్టేబుల్ శ్రావణి గత సంవత్సరం సెప్టెంబర్ నెల లో రోడ్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆమె కుటుంబానికి రూ. 5,00,000 ల చెక్ ను బుధవారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆమె తల్లి దండ్రులకు అందజేశారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నుండి గతంలోనే పది లక్షలు రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వగా, ప్రస్తుతం చీఫ్ ఆఫీస్ వెల్ఫేర్ గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ లో భాగంగా, శ్రావణి తల్లిదండ్రులు ఇంద్రమ్మ, ఈశ్వరయ్యలకు రూ. 5,00,000లు(ఐదు లక్షలు) చెక్కును జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ సహాయం వారి కుటుంబానికి కొంత భరోసానిస్తుందనీ, జిల్లా పోలీస్ శాఖ తరఫున శ్రావణి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. సతీష్ కుమార్, ఆఫీస్ సూపర్డెంట్ బి. నాగమణి, సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, మరియు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ శ్రావణి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను పాఠశాలలో చేర్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



**గద్వాల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా ధరూర్ మండలం పరిధిలో పొలాలలో పనిచేస్తున్న ముగ్గురు బాల కార్మికులను గుర్తించి, సంబంధిత పాఠశాలలో చేర్పించారు. అలాగే పాతపాలెం లోని పొలం లో పనిచేస్తున్న ఒక బాల కార్మికుడిని డ్రాపౌట్ గుర్తించి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు మరియు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందించబడుతున్న మధ్యాహ్న భోజనంలో ఆహార నాణ్యత, విద్యార్థులకు మెనూ ప్రకారం ఫాలో కావాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెల్సుకున్నారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ మాట్లాడుతూ, "బాలల శ్రమ నేరంగా మాత్రమే కాకుండా, వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అంశం. ప్రతి ఒక్కరూ దీనిపై చైతన్యం కలిగి ఉండాలి"అని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు జయన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు ముఖ్య భూమిక పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్/ ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో రిటర్నింగ్ అధికారుల సమావేశం నిర్వహించి వారి బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో 13 జడ్పీటిసి, 136 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే జిల్లాలోని 272 గ్రామ పంచాయతీ లకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అయితే నామినేషన్ల ప్రక్రియ ను వీడియోగ్రఫీ తీయించాలని, నామినేషన్ లో అభ్యర్థి సంతకాలు లేకపోతే, సరైన ధ్రువపత్రాలు జత చేయకపోతే రిటర్నింగ్ అధికారులు గుర్తించి సరి చేయాలని, వీలైనంతవరకు నామినేషన్ తిరస్కరణకు గురి కాకుండా చూడాలని ఆర్ వో లకు కలెక్టర్ సూచించారు. నామినేషన్ వేసేందుకు 100 మీటర్ల దూరంలో కేవలం ఒకే వాహనం వచ్చేందుకు అనుమతి ఉంటుందని, నామినేషన్ వేసే గదిలో ముగ్గురు కంటే ఎక్కువ మంది వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ల పరిశీలన, అప్పీలు, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, అభ్యర్థుల బీ ఫామ్ తదితర విషయాల గురించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వా ర్ క్లుప్తంగా వివరించారు. ఎన్నికల నియమావళి లోని ప్రతి పేజీని ప్రతి అక్షరాన్ని చదువుకొని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆర్ వో లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అన్ని మండలాల ఆర్వోలు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ అధికారిగా పదవి బాధ్యతలు: ఏవో జి రాధమ్మ



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 8.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల నూతన వ్యవసాయ అధికారిగా బుధవారం నాడు ఏవో రాధమ్మ పదవి బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వం నుంచి వచ్చే రైతులకు సంబంధించిన వ్యవసాయ సబ్సిడీ పథకాలను రైతులకు అందిస్తానని రైతులకు అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. మండలంలోని ప్రజలు రైతులు నాయకులు అందరూ సహకరించాలని ఆమె తెలిపారు.

## గంజాయి రవాణా ముఠా అరెస్ట్

- భారీగా గంజాయి స్వాధీనం
- హనుమకొండ ఏసిపి పి.నర్సింహారావు




**హసన్ పర్తి, అక్టోబర్-08(ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ వచ్చిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను కాకతీయ విశ్వవిద్యాలయ పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠా వద్ద నుంచి 41 కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తం గంజాయి విలువ సుమారు రూ.20 లక్షల 50 వేలుగా అంచనా. హనుమకొండ ఏసిపి పి.నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లోని కోచ్ బేహార్ జిల్లా దినత ప్రాంతానికి చెందిన రాను హొస్సైన్ (33), నూర్ మహమ్మద్ మియా (32) అనే ఇద్దరు స్నేహితులు గంజాయి వ్యాపారంలో భారీ లాభాలు వస్తున్నాయని భావించి అక్రమ రవాణాకు పాల్పడినట్లు తెలిపారు. వీరు కృష్ణ చంద్ర బర్మన్ అనే వ్యక్తి వద్ద నుండి రూ.2 లక్షలతో 41 కిలోల గంజాయి కొనుగోలు చేసి లగేజ్ బ్యాగుల్లో దాచుకొని రైలులో సికింద్రాబాద్ వైపు బయల్దేరారని తెలిపారు. పోలీసులను చూసి భయపడ్డ వీరు మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు దిగి, అక్కడి నుండి బస్సులో హనుమకొండ చేరుకున్నారు. అనంతరం ముచ్చెర్ల క్రాస్‌రోడ్డు వద్ద లారీ కోసం ఎదురుచూస్తుండగా, పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి వీరిని అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా ఆపరేషన్‌లో పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రవికుమార్, ఎస్ఐ ఏ.శ్యాంకుమార్, కానిస్టేబుళ్లు కె.బిక్షపతి, పి.తరుణ్‌కుమార్, హీరాలాల్ శర్మ, బి.రవీందర్‌లను ఏసిపి నర్సింహారావు అభినందించారు. ఏసిపి నర్సింహారావు మాట్లాడుతూ, "ఇతర రాష్ట్రాల నుండి అక్రమ రవాణా చేసే వ్యక్తులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తాం. రోడ్డు, రైల్వే మార్గాలపై పటిష్టమైన తనిఖీలు కొనసాగుతాయి" అని హెచ్చరించారు.

## కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డులు చూపి హామీలు ఏమయ్యా అని నిలదీయండి

- మండల పార్టీ నాయకులు సత్య నారాయణ
- కొండూరులో బీఆర్ఎస్ గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**రాయపర్తి అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి గ్రామానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డులు చూపి ప్రజలను ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని నిలదీయాలని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు అన్నారు. బుధవారం రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సత్యనారాయణ రావు, సోమేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణయించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఆ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చల్ల నారాయణరెడ్డి




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి అధ్యక్షతన మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కంకణాల రాజిరెడ్డి, మెరుగు లక్ష్మణ్, సారంగపని బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్స్ దృష్ట్యా బీజేపీ పార్టీలో చేరికలు అవ్వడం శుభపరిణామం అని, భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకలు, వారి పరిపాలన ఆకార్షితులై బీజేపీ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మహాదేవపూర్ అన్నీ స్థానాలలో పోటీ చేసి, గెలిచి తిరుతామణి,కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని,అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక భారీ మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్,కార్యదర్శి సంతోష్, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, చాగర్ల రవీందర్,దాడిగేలా వెంకటేష్,కొక్కు రాకేష్, రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోటీ కోసం ఆస్తుల అమ్మకం...

రాజకీయ రంగంలో రిజర్వేషన్ల ప్రభావం..




**పరకాల, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారవడంతో ఇప్పటి వరకు ప్రచారంలో ఉన్న నాయకులకు నిరాశ ఎదురైంది. రిజర్వేషన్ మార్పులతో తాము అనుకున్న వార్డులు లేక పోవడం వల్ల అనేకమంది పోటీ నుంచి తప్పుకున్న పరిస్థితి ఏర్పడింది.

**ద్వితీయ శ్రేణి నాయకులకి అవకాశం :** రిజర్వేషన్ల మార్పుల నేపథ్యంలో, ఇప్పటి వరకు ప్రత్యక్షంగా రాజకీయాల్లో పెద్దగా లేని ద్వితీయ శ్రేణి నాయకులు ఇప్పుడు రాజకీయంగా ముందుకు రావాలని చూస్తున్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

**ఒకే సీటు కోసం అయిదు ఆరుగురు ఆశావాహులు :** ఒక్కో పార్టీకి చెందిన అయిదు ఆరుగురు వరకు ఆశావాహులు ఉండటంతో పార్టీలలో ఒత్తిళ్లు పెరిగాయి. పార్టీలు ఇంటర్నల్‌గా అభ్యర్థులను బుజ్జగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి.

**"ఇప్పుడు కాదు - తర్వాత పదవి" :** ప్రస్తుత స్థానానికి అవకాశం లేకపోయినా, భవిష్యత్తులో పార్టీ గుర్తించే విధంగా వేరే పదవుల వాగ్దానాలతో బుజ్జగింపులు సాగుతున్నాయి. అభ్యర్థుల్ని ధైర్యం చెబుతూ, వారికి ఆశ చూపుతున్నాయి పార్టీల నాయకత్వాలు.

**పోటీ కోసం ఆస్తుల అమ్మకం :** ఎన్నికల ఖర్చుల కోసం కొంతమంది అభ్యర్థులు తమ భూములు, ఆస్తులను అమ్ముకొనేకి పెడుతున్నారు. పెట్టుబడులు సమకూర్చేందుకు తమ స్థిరాస్తులను కూడా తాకట్టు పెట్టే పరిస్థితి చోటు చేసుకుంది.

**కుటుంబాల ఆందోళన - గెలుపు లేదంటే అప్పులే..** పోటీకి భారీగా ఖర్చు పెట్టి చివరికి గెలవకుంటే ఆర్థికంగా కుదేలవుతారనే భయం కుటుంబ సభ్యుల్లో కనిపిస్తోంది. భవిష్యత్తులో ఆర్థిక భారం మిగలుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

"డబ్బు కాదు - అభివృద్ధే లక్ష్యం" ఓటుకు నోటు ఇవ్వడం కాదు, గ్రామ అభివృద్ధి చేస్తారనే ఆశతో మంచి నాయకులను ఎన్నుకోవాలని యువత పిలుపునిస్తుంది. స్వచ్ఛమైన పాలన కోసం పోటీకి దిగుతున్న వారికి యువత మద్దతు తెలిపే అవకాశం ఉంది.

# మనువాధిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

: రాజ్యాంగం మార్చే కుట్రలో భాగమే ఈ దాడి - చుంచు రాజేందర్




**హసన్‌పర్తి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్. గవాయ్‌పై లాయర్ రాకేష్ కిషోర్ చేసిన దాడి దేశ రాజ్యాంగంపై చేసిన దాడిగా పరిగణించాలని, దాడి చేసిన మనువాధిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిమాండ్ చేశారు.బుధవారం దేవన్నపేట అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో సీజేఐ బీఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ.. "బిజెపి పాలనలో దళితులపై దాడులు విస్తరించాయి. సాక్షాత్తు సుప్రీంకోర్టు న్యాయమూర్తిపైనా దాడి జరగడం దేశం మొత్తం సిగ్గుతో తలదించుకునే ఘటన. న్యాయవ్యవస్థలో సైతం కులరాక్షసి బూసలు కొడుతూ నాట్యం చేస్తోంది. ఈ మనువాధ వ్యవస్థకు ఇప్పుడు తెరపడాలి" అని అన్నారు.అలాగే కాషాయికరణ పేరుతో కొన్ని శక్తులు దేశాన్ని మతపరంగా విభజిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చేతుల నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని పేర్కొన్నారు.మనువాధి రాకేష్‌పై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ 65వ డివిజన్ అధ్యక్షుడు ఇసంపల్లి కిరణ్, రజక సంఘం నాయకుడు పోలేపల్లి సదానందం, డిబిఎఫ్ నాయకులు సుందర్, రాజు, చుంచు కృష్ణ, పవన్ రాజు, కుమారస్వామి, సందేల పాల్సన్, చంటి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపీఠంపై దాడి చేసిన సనాతన ధర్మం పేరా మనువాదుల దుర్మార్గాన్ని ఖండిస్తున్నాం

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి) :** దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం జస్టిస్ బి.ఆర్.గవాయి కాలి బూటు విసిరి అవమాన పరిచిన న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం రోజున తెలంగాణ అంబేద్కర్ సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆధ్వర్యంలో ముల్కనూర్ లో రాస్తారోకో నిర్వహించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై మనువాదులు సిగ్గుగా దాడి, ఆర్ఎస్ఎస్ నేతలు మనువాదాన్ని రెచ్చగొట్టడానికి ఇది నిదర్శనం ధర్మపీఠంపై దాడి చేయడం అంటే భారత రాజ్యాంగాన్ని అవమానపరచడమే అని అన్నారు. ప్రపంచ దేశాల ముందు తలవంపులు తెచ్చిన సంఘటనకు ప్రధాని బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.సుప్రీం ప్రధాన న్యాయమూర్తి పైననే దాడి చేస్తే మనువాదులు సామాన్యులపై, దళితులపై, మైనార్టీలపై, మహిళలపై దాడి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కవ్వ లక్ష్మారెడ్డి, ద్యాగల సారయ్య, ఆదరి శ్రీనివాస్, రేణిగుంట్ల బిక్షపతి, తూముల సదానందం, మాట్ల వెంకటస్వామి, అంబాల చక్ర పాణి, బొల్లంపల్లి ప్రకాష్, వేముల జగదీష్, కాదాసు ప్రవీణ్, తాడూరి చిరంజీవి, సాతూరి రాజమౌళి, గొర్రె తిరుపతి, ఎర్ర కార్తీక్, ఏదులాపురం తిరుపతి, మంచాల చంద్రమౌళి, ముద్దమల్ల నారాయణ, పెండ్యాల కుమారస్వామి, మ్యాదర సదానందం, మంచాల రమ, ఆదరి రమేష్, చిట్యాల ప్రసాద్, సాతూరి కుమార్, రైతు సంఘం నాయకులు తాళ్లపల్లి జగన్,ఒగ్గె శేఖర్, రావుల తిరుపతి, తాళ్లపెల్లి అయిలయ్య, పారునందుల సురేష్, తాళ్లపెల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



**నర్సంపేట/8అక్టోబర్/ప్రజాజ్యోతి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్,ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువులోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షలో ఆర్డీఓ ఉమారాణి, తహశీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అబిడ్ అలీ, రమేష్, కృష్ణా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్

- ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన.
- లక్నెపల్లి పోలింగ్ కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ - మోడల్ ఇందిరమ్మ పరిశీలన







**నర్సంపేట/8అక్టోబర్/ప్రజాజ్యోతి :** నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు.ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కగా జరగాలని,భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ప పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు.నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## తపాలా సేవలను పరిశీలించిన షైన్ స్కూల్ విద్యార్థులు



**హనుమకొండ జిల్లా (ప్రతినిధి, అక్టోబర్ 08,(ప్రజాజ్యోతి) :** హనుమకొండలోని షైన్ ఉన్నత పాఠశాల వరల్డ్ పోస్టల్ డే సందర్భంగా స్థానిక తపాలా కార్యాలయంలో విద్యార్థులు క్యాంపస్ రాంనగర్ సందర్శించి అక్కడ పోస్టల్ స్టాంప్లను తిలకించి తపాలా కార్యాలయం సేవలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి మూల రమాదేవి పోస్ట్ మాస్టర్ పవన్ కుమార్ మరియు పోస్టల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ డైరెక్టర్లు కవిత, రమ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరకాలలో అయ్యప్ప కమిటీ సమావేశం..



**పరకాల, అక్టోబర్ 08,(ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా పరకాలలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరకాల అయ్యప్ప ఆలయంలో మండల కమిటీతో సమావేశం నిర్వహించారు. శబరిమల యాత్రలో నారాయణతోట వద్ద జరిగే అన్నదాన కార్యక్రమం, ప్రతినెల జరిగే ఉత్తర నక్షత్ర అన్నదాన సేవలపై చర్చించి, రాబోయే శబరిమల మండల కాలానికి అవసరమైన రైస్, ఆయిల్, పప్పు దినుసులను దాతల నుంచి సమకూర్చే ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భయాన సంతోష్ కుమార్, సెక్రటరీ పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి ఇనుగాల సుదర్శన్, పరకాల మండల అధ్యక్షుడు దర్శనాదుల రాజు తదితరులు పాల్గొన్నారు. విజయవంతంగా నిర్వహించిన పరకాల మండల కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## అక్రమ విక్రయంపై మంత్రి పొన్నంకు ఫిర్యాదు



**పరకాల, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా, పరకాల బీసీ కళాశాల బాలుర వసతిగృహానికి ప్రభుత్వం అందించిన 12 క్వింటాళ్ల (24 బియ్యం సంచులు) సన్న బియ్యాన్ని అక్రమంగా ప్రైవేటు వ్యక్తికి అమ్మిన ఘటనపై హాస్టల్ వార్డెన్ అందె రవిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన సెప్టెంబర్ 18న హాస్టల్ సమీపంలో బియ్యం విక్రయం జరుగుతుండగా పట్టుబడింది. స్థానిక మీడియా, ఎమ్మార్వో, పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఆటోలో బియ్యం తరలిస్తున్న వార్డెన్ అక్రమం ఒప్పుకున్నట్లు తెలిసింది. అయినప్పటికీ ఇప్పటివరకు ఆయనపై ఎలాంటి చట్టపరమైన లేదా శాఖ పరమైన చర్యలు తీసుకోలేదని, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయగా, ఆయన తక్షణమే విచారణకు ఆదేశాలు జారీ చేయడం, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగింత




**పలిమేల అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపెల్లి జిల్లా పలిమేల మండలంలో మొబైల్స్ పొగోట్టుకున్న వ్యక్తులకు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో కనుగొని తిరిగి అప్పగించడం జరిగింది. మండలం లోని సర్వాయి పేట గ్రామానికి చెందిన లంగారి రాజు మరియు పలిమెల గ్రామానికి చెందిన కుమ్మరి జంపయ్యలు గత పదిహేను రోజుల క్రితం తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకొనీ పలిమెల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్ఐ రమేష్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌లో బ్లాక్ చేసి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్స్‌ని ట్రేస్ చేసి కనుగొని మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వ్యక్తులకు అందజేయడం జరిగింది. అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు మొబైల్స్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే ఫిర్యాదు చేస్తే త్వరగా కనుగొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాజా మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్,ఆర్థికసహాయం



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణం మున్సిపాలిటీ 10 వార్డులోని కిబబశే సాంబారి సత్యం తెల్లవారుజామున అకాల మరణంచెందడంతోవారి పార్థివ దేహానికి 10వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పూల మాల వేసి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబానికి ఆర్థికసహాయంగా 5000 రూపాయలు సహాయం అందించి, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలనీ అభగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎదరబోయిన రామస్వామి, మామిడాల బిక్షపతి, వలుస సత్యం, డాక్టర్ హరి బాబు, మూస్కు రాజేందర్, పసునూరి రమేష్, నాగిశెట్టి ప్రవీణ్, పస్తం కృష్ణ, ఆరేపల్లి కిరణ్ ,;;కంప సమ్మయ్య, మల్యాల శ్రీనివాస్, అడెపు రవిందర్,చిటిమల్ల బ్రహ్మాచారి, గోరంట్ల మహేందర్, మేడి నరేష్, గ్యార శ్రీకాంత్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- భూగర్భ జలాల పెంపుకై విస్తృత చర్యలు చేపట్టాం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలని నిర్వహించామని తద్వారా భూగర్భ నీటిమట్టంలో గణనీయంగా మార్పు వచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. భూగర్భ జల అంచనా సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా భూగర్భ జలాధికారి సి.హెచ్ నర్సింహులు జిల్లాలో గల భూగర్భ వనరుల వివరాలను వివిధ శాఖల అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో జిల్లాలో భూగర్భ జల వనరులను సంరక్షించడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించడానికి జిల్లాలో గణనీయంగా ఇంకుడు గుంతల నిర్మాణం, సోక్ పిట్స్ మొదలగు చర్యలను తీసుకున్నమన్నారు. భూగర్భ జల వనరుల సంరక్షణ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, భూగర్భ జలవనరులను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు ఇచ్చారు. అదే విధంగా, భూగర్భ జల ఉపసంహారణ నిబంధనలు - 2023 ( గ్రౌండ్ వాటర్ ఎక్స్ట్రాక్షన్ రూల్స్ - 2023) నిబంధనలను సంబంధిత శాఖల అధికారులు సమర్థంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీ ఓ, డిఏఓ, డిసిఓ, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):
మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురిలో ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష,జరిమానా మరియు మరో ఇద్దరికి జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు.సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ముగ్గురు పట్టుబడినట్లు తెలిపారు.వారిని ఈరోజు కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు రూ.2000/- జరిమానా,మరో ఇద్దరికి కలిపి రూ.2,000/- జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి పి.వి రమణ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని,ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు.




## బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

మునగాల అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి):
పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం ఫిజు బకాయిలు రాక పాఠశాలల యాజమాన్యం విద్యార్థులను పాఠశాలకు అనుమతించకపో వడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు సోమపంగు గోపి అన్నారు. పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువులకు దూరమయ్యే దుస్థితి నెలకొన్నది అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పథకంలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు అవగాహనా కల్పించిన న్యాయమూర్తి మాదవి లత

భువనగిరి,అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తిఎ,జయరాజు వారి సూచనల మేరకు,సంస్థ కార్యదర్శి వి,మాధవిలత తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు.ఈ




కార్యక్రమం లో న్యాయ మూర్తి పాఠశా లలోని విద్యార్థు లకు విద్యాహక్కుల చట్టం,బాలల హక్కులు,బాల కార్మిక, నిర్మూలన చట్టం, మత్తు పదార్థాల వాడక నిషేధం మరియు,వాటి వలన దుష్పలితాలుఅంశాలపై వివరించ టమే కాకుండా తెలంగాణ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వివిధ చట్టాలపై రూపొందించిన,షార్ట్ ఫిలిమ్స్ చూపించారు మరియు పాఠశాలలో వసతుల కొరత ఉందని తెలిపి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యులు ఆర్.వెంకన్న మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవాలి

### - విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి)
విద్యార్థులు తమ జీవితంలో ఎదురైన అడ్డంకులను, సవాళ్లను నూతన అవకాశాలుగా మార్చుకోవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ లో బుధవారం ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. విద్యార్థులు కెరీర్లో రాణించడానికి ఆత్మ విశ్వాసం, నమ్మకం, క్రమ శిక్షణ, శ్రద్ధతో తమ చదువులను కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ వర్సిటీ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగ అధిపతి ప్రొఫెసర్ సరితా సత్పతి, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# రౌడీ షీటర్స్‌పై పటిష్ట నిఘా..

- దౌర్జన్యాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు
- నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం
- ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించడానికి బ్లుకోట్స్, పెట్రోకార్ సిబ్బంది
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడి
- సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):
పోలీసు స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహ సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనికి చేసి స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు.డి ఎస్ పి ప్రసన్న కుమార్,సి ఐ వెంకటయ్య,ఎస్ ఐ శివతేజ,మహేందర్ నాథ్ ఏఎస్ఐలు,సిబ్బంది ఎస్పికి గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు.పోలీసు సిబ్బంది కవాతు,పోలీసు పరికరాలు తనిఖీ చేశారు.సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకుని విధుల



నిర్వహణపై సూచనలు అందించారు.పోలీసు స్టేషన్ అవరణంలో మొక్కలు నాటారు.అనంతరం ప్రజలకు అందించే పోలీసు సేవలు,నేరాల నమోదు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల తీరు, కేసుల దర్యాప్తు, ప్రకృతి వైపరిత్యాలు సమయంలో పోలీసు పని,కేసుల పురోగతి, సీసీ కెమెరాల ఏర్పాటు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత,శాంతి భద్రతల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నాం.రౌడీ షీటర్ల పై పటిష్టంగా ఉంచాం ప్రతిరోజు వారి కదలికలను తెలుసుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాము,ఇతరులపై భౌతిక దాడులకు దౌర్జన్యాలకు పాల్పడితే అలాంటి వారిపై రౌడీ షీట్స్ నమోదు చేసి పిడి యాక్ట్ పెట్టీ జైలుకు పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.విధులు పట్ల ప్రతి పోలీస్ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో పని చేస్తున్నారు.ఫిర్యాదులపై వేగంగా






స్పందించి,న్యాయం అందించడంలో పారదర్శకంగా పని చేయాలని అన్నారు.పోలీస్ సిబ్బందికి ప్రేరణ కలిగిస్తూ, నైతిక విలువలతో కూడిన సేవను ప్రజలకు అందించాలని సూచించారు.
ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించడానికి బ్లూ కోట్,పెట్రో కార్, డయల్ 100 సిబ్బంది సామర్థ్యంతో పనిచేస్తున్నారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత విధిస్తూ షీ టీం బృందాలు జిల్లా కేంద్రంలో నిత్యం నిఘాలో ఉన్నాయి ఆకతాయి పనులకు పాల్పడుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం కౌన్సిలింగ్ చేయడం చేస్తున్నాము,రోడ్డు భద్రత చర్యల అదృష్ట నూతన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాము అలాగే జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీ ప్రజల అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ ను పునరుద్ధరిస్తున్నాము.జిల్లా కేంద్రంలో ఎక్కువగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి నేను సైతం కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి ప్రసన్న కుమార్, సి ఐ వెంకటయ్య,ఎస్ఐ శివ తేజ,మహేంద్ర నాథ్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు,ఆర్ ఎస్ ఐ అశోక్,ఏ ఎస్ ఐ అంజన్ రెడ్డి,సి సి సందీప్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందండి

- నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకురావాలి
- ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- కొనుగోలులో రైతులు పూర్తి సహకారం అందించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి
- తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నల్గొండ అక్టోబర్ 08
(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తిప్పర్తి ఏర్పాటు చేయగా, ఒకటి తిప్పర్తిలో మరొకటి మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి మద్దతు ధర పొందేలా చూడాలని అన్నారు. డ్రయ్యర్స్ పై



ధాన్యం కొనుగోలు కేంద్రానికి గత సంవత్సరం 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్న చరిత్ర ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని, దాన్యంలో తేమ ఎక్కువగా లేకుండా , 17% మించకుండా తీసుకురావాలని, చెత్త,చెదారం, తాలు వంటి వాటితో తీసుకురావద్దని, ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని, ధాన్యం అమ్మిన రైతులకు 72 గంటల్లో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2 డ్రయ్యర్లను రైతులకు అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గడచిన వారం రోజుల నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని బుధ,గురు వారం రెండు రోజుల్లో జిల్లాలో 100 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్నిటిని ముందుగానే పంపించడం జరిగిందని, ప్రభుత్వం గ్రేడ్ - ఏ ధాన్యానికి 2389 /- రూపాయలు, కామన్ వెరైటీకి 2369 /-రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వనుందని, ఈ సదుపాయాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మద్దతు ధర పొందేందుకు రైతులు ప్రభుత్వం ప్రకటించిన 17 పారామీటర్లను పాటించాలని, తేమ 17% మించకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలను తెలియజేశారు. కాగా గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో మొత్తం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం అంతే మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గత ఖరీఫ్లో 2. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయగా, మిల్లర్లు సైతం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే ఈ సంవత్సరం పూర్తిగా 6 లక్షల




ధాన్యాన్ని తేదీలవారీగా ఒక షెడ్యూల్ ను రూపొందించి రిజిస్టర్లు నిర్వహించాలని, రైతులందరూ సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఉన్నారు.

# రైతులకి ఇబ్బంది కలగకుండా చివరిగింజ వరకు ధాన్యం సేకరించాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో మౌళిక వసతులు కల్పించాలి
- ధాన్యం కొనుగోలు విజయవంతం చేయాలి
- నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):
రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చివరి గింజ వరకు ధాన్యం సేకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు.ఖరీఫ్ (వానాకాలం) 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలుపై బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశం మందిరంలో ఐకెపి, పిఎసిఎస్, ఎఫ్ పి ఓ, మెప్మా శాఖలకు చెందిన కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ ద్వారా 158,పి ఏ సి ఎస్






ద్వారా 122,ఎఫ్ పి ఓ ద్వారా 15,మెప్మా ద్వారా 13 మొత్తం 308 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో ప్రారంభించాలని ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలు లోతట్టు ప్రాంతంలో ఉండకుండా ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలని ప్రతి కేంద్రంలో వేయింగ్ మిషన్,విద్యుత్,త్రాగునీరు,ఫ్లెక్సీపై నిర్వాహకుల పేరు ఫోన్ నెంబర్,టార్పాలిన్ పట్టాలు,పాడి క్లీనర్లు,డ్రైయర్లు,ట్యాబ్ లాంటి మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినప్పటి నుండి మిల్లులో దిగుమతి అయ్యేవరకు నిర్వాహకులదే బాధ్యత కాబట్టి నిర్వాహకులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఎక్కడైనా ఎక్కువ టార్పాలిన్ పట్టాలు అవసరం ఉంటే ముందస్తుగా సర్దుబాటు చేసుకోవాలని అన్నారు.జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసినప్పుడు ఏమైనా సమస్యలు గుర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది కాబట్టి గతంలో జరిగిన తప్పులు దొర్లకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు గడ్డి,తాలు,దుమ్ము లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు మండలాల వారీగా షెడ్యూల్ తయారుచేసి ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి పంపిణీ చేయాలని సివిల్ సప్లై డిఎం ను ఆదేశించారు.ధాన్యం కాంటా వేసిన తర్వాత వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించే విధంగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఐ కే పి,పి ఏ సి ఎస్,మార్కెటింగ్,మెప్మా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేసి విజయవంతం చేయాలని,కలెక్టరేట్ లో కంట్రోల్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసి రైతుల నుండి ఫిర్యాదు అందగానే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ కే సీతారామరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మిల్లర్ల ధర కంటే ఎక్కువ మద్దత్తు ధర కల్పిస్తుందని గ్రేడ్ ఎ ధాన్యం రకానికి రూపాయలు 2389, కామన్ రకానికి చెందిన ధాన్యానికి రూపాయలు 2369 మద్దతు ధర ఇస్తుందని అలాగే సన్న రకం వడ్లకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ కల్పిస్తుంది కాబట్టి రైతులు నష్టపోకుండా అన్ని ఏర్పాట్లను కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయాలని ఆకస్మిక వర్షాలు కురుస్తున్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఏపీఎంలు,పి ఎస్ సి ఎస్ సి ఓ లు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు ఎన్ని అవసరం ఉంటే అన్ని సరఫరా చేసేలా చూసుకోవాలని, వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు అన్ని ప్రారంభించేలాగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశానికి డిఆర్డిఏ పిడి వివి అప్పారావు,డిఎస్ఓ మోహన్ బాబు,డిఎం రాము,డి సి ఓ పద్మ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, రవాణా అధికారి జయప్రకాశ్ రెడ్డి, ఐకెపి,పి ఎస్ ఎస్ అధికారులు,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# 71వ వన్యప్రాణి వారోత్సవాలు



**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 8** ఇందల్వాయి మండల కేంద్రంలోని అడవి శాఖ అధికారులు నిర్వహించిన 71వ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి వన్య ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం ఎఫ్ఆర్ఓ రవి బట్ మాట్లాడుతూ. మన అడవిని సంరక్షించుకోవాలని అడవిని మనమే కాపాడుకోవాలని ఆయన అన్నారు అడివిలో జీవించే జీవరాశులను చంపరాదని రెండో తారీకు నుంచి 8 వరకు నిర్వహించిన వారోత్సవాలను విజయవంతం చేసినందుకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనుమతి లేనిది అడవిలోకి వెళ్ళరాదని ఎఫ్ఆర్ఓ అన్నారు. మన అడవి మనం సంరక్షించుకోవాలని అనుమతి లేనిదే కల్పముక్క లను కొయ్యరాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రవి బట్. బీట్ ఆఫీసర్లు రాకేష్ డ్రైవర్ మోహిన్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా కొమరం భీమ్ 85వ వర్ధంతి



**ఆర్మూర్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో ఉన్న ఆదివాసుల ఆరాధ్య దైవం గోండుపులి జల్,జంగిల్, జమీన్, ఆదివాసులకే చెందాలని పోరాడిన కొమురం భీమ్ విగ్రహానికి పౌర్ణమి 85 వర్ధంతి సందర్భంగా గ్రామ ఆదివాసి నాయకపోడ్ సంఘా అధ్యక్షుడు మీనుగు ప్రవీణ్ కుమార్,ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకపోడ్ ఆర్మూర్ మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి గౌతమ్ సంఘం సీనియర్ నాయకుడు మీనుగు నాగరాజు మాట్లాడుతూ మా ఆదివాసుల ఆరాధ్య దైవం భూమికోసం నీరు కోసం అడవి కోసం పోరాడి అడవి పైన హక్కులు మాకే చెందాలని నిజాం ప్రభుత్వంతో పోరాడి అసువులుబాసి న కొమరం భీం వర్ధంతిని మా ఆదివాసులుప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో పౌర్ణమి నాడు జరుపుకుంటారని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మీనుగు ప్రవీణ్ కుమార్,మేడిపల్లి గౌతమ్,సంఘ మాజీ అధ్యక్షుడు మేడిపల్లి గిరీష్, బుర్రోళ్ళ గంగాధర్, మేడిపల్లి సాగర్,అంబటి సురేష్, ప్రసాద్ మీనుగుధర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ట్రాస్మా అధ్యక్షుడుగా భాషిత సుందర్

– ప్రైవేట్ స్కూల్ల సమస్యలపై పోరాటం చేస్తా



**ఆర్మూర్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్,తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) నిజామాబాద్ జిల్లా ఎన్నికలు ఈ రోజు ఆర్మూర్‌లో శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా పొలపల్లి సుందర్ (శ్రీ భాషిత స్కూల్, ఆర్మూర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్కిడ్ స్కూల్ నిజామాబాద్ ప్రతినిధి క్రాంతి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, ఎన్నికల అధికారిగా పర్యవేక్షించారు. నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు వేదం శ్రీనివాస్ రెడ్డి,ఈఎన్నికలకు పరిశీలకుడిగా హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొని నూతన నాయకులకు అభినందనలు తెలిపారు. సుందర్,కాంతి నాయకత్వంలోట్రాస్మా నిజామాబాద్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించి, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందని సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు. సభ చివర్లో ధన్యవాదములతో కార్యక్రమం ముగిసింది. ట్రస్మా సభ్యులందరూ ఏకతాటిపై,ఉండి అభివృద్ధి దిశగా కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన జిల్లా బీజేపీ అధ్యక్షుడు



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 8 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని జిల్లా బిజెపి అధ్యక్షుడు దినేష్ కుల చారి. రూరల్ క్యాంపు కార్యాలయం లో పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. గత నెలలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి. బుధవారం ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేకు ల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీ నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అనంతరెడ్డి,మాజీ సర్పంచ్ పద్మ రెడ్డి,బీజేపీ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వరి,బీజేపీ నాయకులు,బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

– ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులు పంపిణీ చేయాలి



**మద్నూర్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ యస్ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని పిట్లం మండలం లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే మాట్లాడారు. కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి జడ్పీటీసీతో ఎంపీటీసీ, సర్పంచ్ వార్డుమెంబర్ పదవులను కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకే టిక్కెట్లు వస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కష్టపడి పనిచేస్తే.. బి ఆర్ యస్ పార్టీ ని గెలిపిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలు అమలు చేయలేదని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ అందించాలని హన్మంత్ షిండే అన్నారు. రైతులకు ఎన్నో గోసలు పడుతున్నారు. యూరియా కొరకు పడిగాపులు కాస్తున్నారు.కెసిఆర్ ప్రభుత్వం లో ఏనాడు రైతు కంట నీరు రాలేదు రైతులకు సంతోషం ఉంచిన నాయకులు కెసిఆర్ మాత్రమే.

# సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**రాజంపేట, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడం పట్ల రాజంపేట రజక సంఘ అధ్యక్షుడు బద్రి స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయడం న్యాయపరంగా సంతోషకరమైన పరిణామమని, రాబోయే హైకోర్టు తీర్పు కూడా బీసీలకు అనుకూలంగా రావాలని



ఆశిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రతి బీసీ సమాజ సభ్యుడు హర్షించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ బిల్లును అమలు చేసేలా అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్‌ను అడ్డుకునే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రజక సంఘ సోదరులు, బీసీ సంఘాలు ఈ తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

# ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనకి నిర్వహించిన తుకారం రాథోడ్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్.8** ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయిని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ షారోన్ పైని క్రిస్టినా ను హెపటైటిస్ బి కిట్లు, రాపిడ్ డయాగ్నొస్టిక్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, జ్వరమునకు సంబంధించి రక్త పరీక్షలు కూడా చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులలో ఈగలు, దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని,దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా డెంగ్యూ,చికున్ గున్యా,ఫైలేరియా, మెదడు వాపు లాంటి వ్యాధులు అరికట్టడానికి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని,100 ఇండ్ల చుట్టూ గల పరిసర ప్రాంతాలలో డెమో పాస్ స్ప్రే చేయాలని,. ఇంటింటికి జ్వరం సర్వే ఆశా కార్యకర్తలచే నిర్వహించలని, ప్రతి శు క్రవారం నిర్వహించే ఇంటింటి కార్యక్రమం యొక్క ముందస్తు ప్రణాళికలను సిద్ధంగా ఉంచుకోవాలని, లార్వా నివారణ కొరకు వాడే టెమోఫాస్ ను అందుబాటులో ఉ ంచుకోవాలని, డెంగ్యూ కేసు వచ్చిన గ్రామంలో నాలుగు వారాలపాటు ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ , ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ల్యాబ్ టెక్నీషియన్ అనితా రాథోడ్, ఫార్మసిస్ట్ విజయలక్ష్మి, ఆనంద్, నర్సింగ్ ఆఫీసర్ ప్రకాష్, గంగామణి పాల్గొన్నారు

# గవాయ్ పై దాడిని ఖండిస్తున్నాం



**మోర్తాడ్ అక్టోబర్ 8( ప్రజా జ్యోతి)** సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయమూర్తి జస్టిక్ బిఆర్ గవాయి పైదాడిని ఖండిస్తున్నామని భారత రాజ్యాంగంపై దాడి జరిగిందని మండల డి ఎస్ ఎస్ ఖండిస్తున్నామని అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశము మాట్లాడారు. భారత రాజ్యాంగంపై దాడి జరిగినదని ఆర్ఎస్ఎస్ మనవాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉ ద్యమం ఉధృతం చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో డి ఎస్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కాశీరాం బాలాజీ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ కార్యవర్గ సభ్యులు సాగర్ ఎం రాజేందర్ పాల్గొన్నారు.

# రైతు వేదికలు మందుబాబుల అడ్డాగా మారుతున్నాయ్

– కొండాపూర్, ఆర్గొండ గ్రామాల ప్రజల ఆవేదన





**రాజంపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్, ఆర్గొండ గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలు తమ అసలు ప్రయోజనాన్ని కోల్పోయి, మందుబాబుల అడ్డాగా మారుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల నుండి దూరంగా ఉండే ఈ రైతు వేదికల్లో మద్యం సేవించడానికి అన్ని సౌకర్యాలు ఉండటంతో కొందరు వ్యక్తులు వీటిని మద్యం తాగేందుకు కేంద్రాలుగా మార్చుకున్నారని గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతు వేదికల వినియోగంపై ఎటువంటి శ్రద్ధ చూపకపోవడంతో, అవి అప్రయోజకంగా మారాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేదికల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి, పరిసరాలు అస్వచ్ఛంగా మారాయని వారు ఆవేదన చెందుతున్నారు. లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ వేదికలు వృథా అయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో కూడా గ్రామాల్లో మద్యం విక్రయాలు సాగినట్లు ప్రజలు ఆరోపించారు. ప్రస్తుతం రైతు వేదికల వద్ద కొందరు వ్యక్తులు మద్యం సేవించడం చూస్తే తీవ్ర నిరాశ కలుగుతోందని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే ఈ పరిస్థితిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు, దృష్టి సారించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# సాటాపూర్‌లో భారీ వర్షం

– చెరువులను తలపించిన రోడ్లు – స్తంభించిపోయిన జనజీవనం
– అరగంట పాటు భారీ వర్షం



**రెంజల్, అక్టోబర్ 08 ( ప్రజాజ్యోతి ) :** రెంజల్ : రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కురియడంతో రోడ్లు చెరువులను తల పించాయి. జనజీవనం స్తంభించిపోయింది. రోడ్లు నిర్మానుషంగా మారాయి. ప్రయాణికులు ఎక్కడికక్కడ నిలిచిపోయారు. అరగంట పాటు వర్షం ఎడతెరిపు లేకుండా కురిసింది. అరగంట తర్వాత వర్షం తగ్గుముఖం పట్టింది. ప్రయాణికులు వారి వారి ప్రయాణాలు యధావిధిగా కొనసాగించారు. రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బందికరంగా ప్రయాణాలు కొనసాగించవలసి వచ్చింది.

# గర్భిణీలకు పిల్లలకు టీకాలు

– మండలంలోని 7 ఉప కేంద్రాలలో రోగ నిరోధక టీకాల కార్యక్రమం





**భిక్కనూరు ,అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో భిక్కనూరు ఉ పకేంద్రాన్ని పరిశీలించి, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,గర్భవతులకు వ్యాక్సిన్, పొటెన్సీ, బీపీఎంలను చూశారు. వ్యాధి నిరోధక రిజిస్టర్లను, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు .ఎన్సిడి స్క్రీనింగ్ లో భాగంగా అందరూ ఆశా కార్యకర్తలు సిబ్యాక్ చేయాలని ఆదేశించారు. ప్రతి ఏఎన్ఎం రోజు లో 10 మందిని 30 సంవత్సరాల లోపు వాళ్లను ఆరోగ్యపరీక్ష జరపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాజమణి, సువర్ణ ,శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి




**మోర్తాడ్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి)** మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని లేనిచో దళారుల చేతుల్లో క్వింటాలుకు 400 నుండి 500 రూపాయలు నష్టపోతున్నారని రైతులు అన్నారు. బుధవారం ఎర్గట్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే వాళ్ళు రైతులను ఆదుకోవాలని లేనిచో ప్రతీ రైతు ఉ ద్యమిస్తారని ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందా మధ్య దళారులకు అండగా ఉంటుందా తేల్చుకోవాలని లేనియెడల ప్రతీ రైతు కదిలివచ్చి హైవే దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏలేటి నారాయణ రెడ్డి బూమేష్ రమేష్ మహిపాల్ రెడ్డి రామరాజు లింగారెడ్డి వంశీ రిషి తదితరులు పాల్గొన్నారు

# హమాలీల విభజన

**బిక్కనూరు, అక్టోబర్ 8(ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో, హమాలీల విభజన చేశారు. ఇందులో బిక్కనూర్ మార్కెట్ కమిటీ నుండి పోలీస్ స్టేషన్ వరకు



భిక్కనూరు హమాలీలకు కేటాయించగా, చౌరస్తా నుండి మక్కా మసీదు వరకు బిహారీ హమాలీలకు కేటాయించారు. ఈ కార్యక్రమంలో సహకార కమిటీ అధ్యక్షులు గంగుల భూమయ్య, నరసింహ రెడ్డి, మహిపాల్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కామారెడ్డికి సంబంధించిన మొదటి కేసు విజయవంతంగా నిర్వహించాము

– యశోద హాస్పిటల్ డాక్టర్ వినయ్ కుమార్




**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 08. (ప్రజాజ్యోతి)** తక్కువ ఖర్చుతో ఎక్కువ బాధ లేకుండా తొందరగా తన పనులు తాను చేసుకునే విధంగా వ్యాధిని నయ చేయడం జరిగిందని కామారెడ్డికి సంబంధించిన మొదటి కేసులో విజయం సాధించినట్లు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సికింద్రాబాద్ క్లినిక్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకు చెందిన సుమలత అనే ఉపాధ్యాయురాలకు రక్తనాళాల వ్యాధి తో నడుము నొప్పి రాగా ఆ వ్యాధిని ఇంజక్షన్ ద్వారా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సికింద్రాబాద్ క్లినిక్ సెంటర్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఆసుపత్రులు తిరిగినా చికిత్స జరగని సుమలతకు ఆ నడుము నొప్పి వ్యాధి నయం కాలేదని తమ ఆసుపత్రికి రాగా తమ ఆసుపత్రిలో వ్యాధిని గుర్తించి మెరుగైన వైద్యం అందించి నాలుగు రోజులలో యధావిధిగా ఆమె విధులు ఆమె నిర్వహించుకునే విధంగా చేయడం జరిగిందన్నారు. ఇది ముఖ్యంగా రక్తనాళాల్లో చీలిక ఏర్పడినప్పుడు ఈ నడుము నొప్పి వ్యాధి రావడం జరుగుతుందన్నారు. దీనిని మొదట్లోనే గుర్తిస్తే పెద్దగా ఖర్చు లేకుండానే మందుల ద్వారా నయం చేయడం జరుగుతుందని, రోగులు వ్యాధిని గుర్తించే విషయంపై జాగ్రత్తలు వహించాలన్నారు. తాను గత 20 సంవత్సరాలుగా బెంగళూరులో వైద్యం చేయడం జరిగిందని గత ఆరు నెలలుగా సికింద్రాబాద్లోని యశోద ఆసుపత్రిలో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా నిలబడి ఉండడం, ఎక్కువగా కూర్చుని విధులు నిర్వహించే వారికి ఈ వెన్నుపూస వ్యాధి రావడం జరుగుతుందని, దీనిని మొదట్లో గుర్తించి వైద్యం చేయించుకోకపోతే తెల్ల కణాలలో ఏర్పడిన చిలుక కింది వరకు వచ్చి కాళ్లు పడిపోయే ( పక్షవాతం ) అవకాశం ఉంటుందని, అంతేకాకుండా కాళ్లకు నల్లటి మచ్చలు పుండ్లు అయ్యే అవకాశం ఉంటాయన్నారు. ప్రతి నెల కామారెడ్డిలో రెండవ బుధవారం అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. వైద్యం చేయించుకున్న సుమలత మాట్లాడుతూ.. ఈ వ్యాధి అర్థంకాక వెన్నుపూస రావడంతో కిడ్నీ డాక్టర్ను, హాట్ డాక్టర్ను నాలుగు రకాల డాక్టర్లను కలిసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఆ తర్వాత నాలుగు నెలల క్రితం సికింద్రాబాద్ లోని ఆసుపత్రికి వెళ్లడం జరిగిందని అక్కడ తనకు ఇంజక్షన్ ద్వారా వ్యాధి నిర్ణయం చేయడం జరిగిందన్నారు. ఈ వ్యాధి నయం కావడానికి వేరే ఆసుపత్రిలో ఖర్చు 7 లక్షలకు పైగా చెప్పారని, ఈ యశోద ఆసుపత్రిలో ఈ ఇంజక్షన్ ద్వారా నాలుగు లక్షల లోనే పూర్తిగా వ్యాధినియమైందన్నారు. నాలుగు రోజులలో యధావిధిగా నా పనులు నేను చేసుకుంటున్నాను అన్నారు. యశోద ఆసుపత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి కుటుంబానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ సాయం

– చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి పరామర్శ



**కొమురవెల్లి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** మండలంలోని గౌరాయిపల్లి గ్రామానికి చెందిన మాట్ల బాలయ్య కుమారుడు సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మూడు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఫౌండేషన్ తరపున ₹5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఏ ఆపద వచ్చినా నేను మీకు అండగా ఉంటాను" అని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందించిన పండు పౌండేషన్ సభ్యులు



**తొగుట అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన గొడుగు రామ కిష్టయ్య కుటుంబానికి పండు పౌండేషన్ సభ్యులు చిక్కుడు స్వామి ఆధ్వర్యంలో బుదవారం యాభై కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో కాని, అనారోగ్య సమస్యలతో కానీ అకాల మరణం చెందిన నిరుపేద కుటుంబాలకు తమ పండు పౌండేషన్ తరపున ఇతోధిక సహాయం అందించి ఆదుకుంటామని, అందులో భాగంగా తుక్కాపూర్ గ్రామంలో ఇప్పటికే పలువురికి తమ పౌండేషన్ తరపున ఆపన్న హస్తం ఆడించడం జరిగిందన్నారు. తమ సేవలను భవిష్యత్తు లో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాయిని బాలరాజు, బాయిని స్వామి, బొంబాయి వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ జిల్లాగా తీర్చి దిద్దుదాం

– సిపిని కలిసిన టిఎన్జిఓ ప్రతినిధులు



**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):-** జిల్లాను అభివృద్ధి లో ఆదర్శంగా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పోలీస్ కమిషనర్ విజయకుమార్ సూచించారని టి. ఎన్. జి.ఓ ప్రతినిధులు తెలిపారు. ఇటీవల సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ గా భాద్యతలు చేపట్టినవిజయకుమార్ ను టిఎన్జీవో సిద్దిపేట పక్షాన బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులకు ఏమైనా ఇబ్బంది ఉంటే తన దగ్గరికి రావాలని, ఉద్యోగాలు అందరూ కలిసిమెలిసి పనిచేయాలని, సిద్దిపేట జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని పోలీసు కమిషనర్ కోరారని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి, సహ అధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, మామిడాల రామ్మోహన్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు చెవిటి నగేష్, కార్యదర్శి సుమన్, ఉపాధ్యక్షులు మహేష్ లు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం

– మాజీ ఎంపీపీ ధార సత్యనారాయణ



**దౌల్తాబాద్ అక్టోబర్0 8: ప్రజా జ్యోతి** అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ పేద ప్రజల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎంపీపీ దార సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో విషప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనలో పాల్గొనని బీఆర్ఎస్, బీజేపీ నేతలకు బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడే అర్హత లేదని ఘాటుగా విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే ఘనవిజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు, మాజీ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, భద్రయ్య, ఆది బాలకృష్ణ, దుద్దెడ స్వామి, యాదగిరి, యేసు, స్వామి తదితరులున్నారు.

## సత్తా చాటిన మహిళ కళాశాల విద్యార్థినీలు





**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి):-** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు రాష్ట్రంలో వివిధ విశ్వ విద్యాలయాల్లోని క్యాంపస్ సీట్లు సాధించి సత్తా చాటారు. సిద్దిపేటలో మహిళా కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసిన చండి,నితీష,నందిని రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో క్యాంపస్ సీట్లు సాధించి కళాశాల ప్రతిష్టను ఇనుమడింపజేశారు. సిపి జి.ఈ.టి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఏ.చండి ఉస్మానియా విశ్వవిద్యాలయం లో 7 వ ర్యాంక్ సాధించగా, ఇదే విభాగంలో జి.నితీష, ఆర్.నందిని శాతవాహన విశ్వవిద్యాలయ క్యాంపస్ సీట్లు సాధించారు. సిద్దిపేట మహిళా కళాశాల విద్యార్థులు క్యాంపస్ సీట్లు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ విద్యార్థినీలను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్వేత,డాక్టర్ స్రవంతి, డాక్టర్ సువర్ణాదేవి, కిషోర్,హరి ప్రసాద్, డాక్టర్ స్వప్న,కంప్యూటర్ సైన్స్ విభాగం ఇంచార్జ్ కమలాకర్ తదితరులు విద్యార్థినిలను అభినందించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఎక్కడ

– రైతుల పట్ల ప్రభుత్వ చిన్నచూపు – ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకుని నష్టపోతున్న రైతులు





**సిద్దిపేట అర్బన్,అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):-** కాంగ్రెస్ ప్రభుత్వం మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక లాంటి రైతన్నల నడ్డి విరుస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు కోల రమేష్ లు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులుగా మార్కెట్ యార్డులో మొక్కజొన్నలు పోసి మద్దతు ధరకు ప్రభుత్వం కొంటుందని ఎదురు చూస్తున్నా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని, ఇది రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అని విమర్శించారు. బుధవారం నాడు సిద్దిపేట మార్కెట్ యార్డ్ ను బిఆర్ఎస్ నాయకులు సందర్శించి గత నెల రోజులుగా మార్కెట్లో మొక్కజొన్నలులు పోసి ఇబ్బందులు పడుతున్న రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో చేసేది లేక రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. మద్దతు ధర రూ. 2400 ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తులకు 2050 రూపాయలకే అమ్ముకుంటూ రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.గత ప్రభుత్వంలో సిజనల్ వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మక్కలు, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సిద్దిపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల అరవింద్ రెడ్డి, శాతారాజుపల్లి ఆంజనేయులు,మెడిశెట్టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బాధ అంతా ఇంత కాదు.. కోతుల వల్ల రైతుల తీవ్ర నష్టం!

– వీధులలో నడవాలంటేనే భయం



**కొండపాక అక్టోబర్ 8...ప్రజా జ్యోతి ..**కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామం కోతుల బీభత్సంతో పంట పొలాలతోపాటు గృహాలలో సైతం కోతులు చేరి రైతులను గ్రామస్తులను ఎంతో ఇబ్బందికి గురిచేస్తున్నాయి. పొలాల్లో పండిన పంటలు నాశనం అవుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పగలు, రాత్రి ఎప్పుడైనా గుంపులుగా తిరిగే కోతులు పంటలనే కాదు, ఇంటి చుట్టుపక్కల ఉన్న వస్తువులు, ఆహారం కూడా చెడగొడుతున్నాయ్. వీధులలో నడవాలంటే భయంతో వనికిపోయిన జనాలు గ్రామస్తులను కోతులు కలిసి ఆసుపత్రుల పాలు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. కోతుల బాధ అంతా ఇంత కాదు అని గ్రామస్తులంతా చెబుతున్నారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలు ఒక్కసారిగా నశించిపోవడంతో ఆవేదనకు గురవుతున్నారు. చివరికి గ్రామస్తులంతా సంగటితమై కోతులను తరలించడానికి నిర్ణయం తీసుకున్నారు.ప్రతి ఇంటి వారు 500 రూపాయల చొప్పున వసూలు చేసి, కోతులు పట్టే వారిని పిలిపించి ప్రతి కోతికి 250 రూపాయల చొప్పున ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. పట్టుబడిన కోతులను అటవీ ప్రాంతాల్లో వదిలేస్తున్నారు. ఇది ఒక్కరోజు సమస్య కాదు, నెలలుగా కొనసాగుతున్న ఇబ్బంది అని గ్రామ పెద్దలు చెబుతున్నారు. "మా గ్రామంలో మనుషుల కన్నా కోతులే ఎక్కువ అవుతున్నాయ్" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ప్రభుత్వం ఈ కోతుల సమస్యపై దృష్టి పెట్టకపోతే రైతులకు తీవ్ర నష్టం ఏర్పడే అవకాశం ఉంది.

## స్వచ్ఛ సిద్దిపేటలో అందరూ భాగస్వాములు కావాలి

– మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్





**సిద్దిపేట,అక్టోబర్08, (ప్రజాజ్యోతి):** మన ఇల్లు శుభ్రంగా ఉంటే, మన పట్టణం స్వచ్ఛంగా ఉంటుందని పట్టణ కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్%-%2025 లో భాగంగా బుధవారం సిద్దిపేటలోని క్రాంతి హైస్కూల్ విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటి వద్ద వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదనీ, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు అందరం కృషి చేయాలన్నారు.ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు.పూర్వ కాలంలో కూరగాయలు, మాంసం కొనుగోలు చేసేందుకు ప్రజలు బట్ట సంచులు, టిఫిన్ బాక్సులు వాడేవారని తెలిపారు. మీ తల్లిదండ్రులు మార్కెట్‌కు వెళ్తే, బట్ట సంచులు తీసుకెళ్లేలా మీరు గుర్తుచేయాలని విద్యార్థులను కోరారు. పాఠశాలల్లో విద్యాభ్యాసంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కూడా ఉండాలని కమిషనర్ తెలిపారు.క్రాంతి హైస్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ స్వచ్ఛ సిద్దిపేట కోసం ఒక రోజు సమయం కేటాయించి శ్రమదానం చేస్తామని ,పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములమవుతామని తెలిపారు.విద్యార్థులు కమిషనర్ ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భగవాన్ , అర్పితా రెడ్డి, ఐటీసీ వావ్ ఈ శ్రీ ఫౌండేషన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## లిప్పన్ కళారూపానికి ఆధునికత

– గీతం వాస్తుశిల్ప విద్యార్థుల సృజనాత్మకోత్సవం
– నెక్సస్–2025లో సాంస్కృతిక, సృజనాత్మక, సహకార వేడుక



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి అక్టోబర్ 8:** శతాబ్దాల నాటి లిప్పన్ కళారూపానికి ఆధునిక సొబగులు అద్దుతూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ 'నెక్సస్%-%2025' పేరిట బుధవారం సృజనాత్మకత, సంస్కృతి, సహకారానికి వేదికగా నిలిచింది. లిప్పన్ కళ యొక్క కాలాతీత ఆకర్షణను సమకాలీన డిజైన్ దృక్పథంతో మిళితం చేస్తూ విద్యార్థులు సాంప్రదాయ వారసత్వాన్ని నూతన వెలుగులో ప్రతిబింబించారు.ఎనిమిది కళాశాలల నుండి 55 మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మక ప్రతిభను, జట్టు భావనను ప్రదర్శించారు. సాంప్రదాయ చేతిపనుల అన్వేషణగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆవిష్కరణ, బృందకృషి, కళాత్మక వ్యక్తీకరణల సమ్మేళనంగా రూపాంతరం చెందింది. విద్యార్థుల స్కెచ్‌బుక్‌లలో సంక్లిష్టమైన లిప్పన్ నమూనాలు వికసించగా, గాలికి ఎండిన మట్టి చేతుల్లో కళాఖండాలుగా రూపుదాల్చింది.వర్ధమాన వాస్తుశిల్పులు పాతకాలపు కళారూపానికి ఆధునిక శైలి జోడించి, భారతీయ కళా వారసత్వానికి కొత్త రూపం ఇచ్చారు. కార్యక్రమం మొత్తం విద్యార్థుల ఉత్సాహం, ఊహాశక్తి, సహకార స్ఫూర్తితో కళాత్మక వాతావరణంగా మారింది. నేటి నిర్మాణ, డిజైన్ రంగాల్లో సాంప్రదాయ మూలాంశాలకు కొత్త అర్థం సంతరించుకోవచ్చని ఈ కార్యక్రమం చూపించరునెక్సస్%-%2025ను వీక్షా నోముల (యూనిట్ సెక్రటరీ, మూడో సంవత్సరం), జక్కిడి అద్వయ స్ఫూర్తి (యూనిట్ డిజైనర్, రెండో సంవత్సరం) ఆధ్వర్యంలో, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రుతి గాల్లి సమన్వయంతో నిర్వహించారు.

## భార్య, కొడుకులు కలసి భర్త హత్య

● మద్యం మత్తులో గొడవే దారుణానికి కారణం

**కొండపాక కుకునూరుపల్లి, అక్టోబర్ 8 ప్రజా జ్యోతి:**.మద్యం మత్తులో భార్యతో తరచూ గొడవపడే మహేందర్‌ను భార్య సంతోష, ఆమె తమ్ముళ్లు, కొడుకులు, పరిచయస్తులతో కలిసి హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. తాగి స్పృహ తప్పి పడుకున్న మహేందర్‌ను వాగులోకి తీసుకెళ్లి కట్టేసి నీటిలో పడవేశారని పోలీసులు తెలిపారు.

### పట్టణంలో హైడ్రా ద్వారా
## అక్రమ కట్టడాలను తొలగించాలి

– సిపిఐ డివిజన్ కార్యదర్శి కే నర్సింలు హైడ్రా కమిషనర్‌కి లేఖ

**జహీరాబాద్, అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలోని మున్సిపల్ నాలాలపై అక్రమ కట్టడాలను హైడ్రా ద్వారా తొలగించా లని హైదరాబాద్ కమిషనర్ కి బుధవారం రోజు లేక రాసిన సిపిఐ డివిజన్ కార్యదర్శి కే. నర్సింలు జహీరాబాద్ పట్టణం పెద్ద పారాశ్రామిక వాడగా




ఎదుగుతుందని 1962 లో జహీరాబాద్ నగర పంచాయతీగా ఏర్పడిందని పట్టణంలో లక్ష ఇరువై వేయిలకు పైగా జనాభా ఉందని డెబ్బై వేయిలకు పై చీలుకు ఇండ్లు ఉన్నాయని పట్టణంలో 37 వార్డులు ఉన్నాయని ఆయన అన్నారు. పట్టణంలో లేఅవుట్ ద్వారా సీసీ రోడ్లు గాని మురికి కాలువలు గాని మున్సిపల్ అధి కారులు నిర్మించడం జరిగింది. కానీ పట్టణం లో బడా నాయకులు మురికి కాలువలపై పెద్ద పెద్ద కాంప్లెక్స్ లు నిర్మించినారు. ఇండ్లు నిర్మించుకొని మునిసిపాల నాలలు కబ్జాలు చేస్తూ ఉన్నారు. సీసీ రోడ్లు సైతం వదలకుండా నిర్మాణాలు చేపడు తున్నారు. వందలో 50 శాతం ఆక్రమణ మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్లు నిద్రమత్తులో అన్నారు. దానివలన వర్షాకాలం వచ్చిందంటే పట్టణంలోని మురికి కాలువలు నిండి ఇండ్ల లోకి నీరు రావడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అసలు అక్రమ కట్టడాలను ప్రోత్సహించింది మునిసిపల్ అధికారులేనని అన్నారు. నాళాల మీద ఉన్న భవనాలను కూడా దాని విషయంలో వెనుకకు జంకొద్దని ఎంత పెద్ద లీడర్లు వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ పనైనా అక్రమంగా ఉన్నాయని తెలిస్తే అధికారులు వాటిని కూల్చే అధికారం అధికారులకు ఉంటుందని అన్నారు. ఆ విధంగా నిర్ణయాలు తీసుకొని అధికారులు ముందుకు వెళుతూన్నారు. ఆ విధంగా జరిగినట్లయితే పట్టణ ప్రజలకు అనువుగా ఉంటుందని పద్ద నీరు సులువుగా పోతాయని వాటి వలన వార్డుల్లో మురికి నీరు నిలువ డానికి అవకాశం ఉండదని అన్నారు. అదే విధంగా మున్సిపల్ అధికారులు ఎన్నోసార్లు రోడ్డుని కొలతలు చేసి అక్రమంగా కట్టిన కట్టడాలను తొలగిస్తామని వాళ్లకు నోటీసులు ఇచ్చి ఇంతవరకు వాటిని ఏమి చేయకుండా ఉన్నారంటే మరి అది అధికారుల నిర్లక్ష్యమా లేకుంటే లీడర్ల ఒత్తిడి వలన ఆగిపోయాయా అధికారులే చెప్పాలి అక్రమంలో ఉన్న వాటిని తొలగిస్తామని చెప్పి మునిసిపల్ అధికారులే చెప్పారు మరి ఇప్పుడు ఏమైంది ఎన్ని రోజుల నుంచి మరి అవి గుర్తుకు రావడం లేదా అని లేక ఎవరిదైనా పెద్ద లీడర్ల ఒత్తిడి వలన ఆగిపోయారు. మరి ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. మునిసిపల్ అధికారులు లే అవుట్ లో పెద్ద పెద్ద నాళాలు ఉన్నాయి కుమార్ హొటల్ వెనుక నుండి ఆర్య నగర్ కు వెళ్లే పెద్దనాల మరియు ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న పెద్దనాల, బాగ రెడ్డి పల్లె లో ఉన్న పెద్దనాల లిక్కర్ కోర్ట్ పక్కన ఉన్న పెద్దనాల మాణిక్ ప్రభు మహిళల్లో ఉన్న పెద్దనాల గడిలో ఉన్న పెద్దనాల అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు. అసలు లేఔట్ లో పెద్ద పెద్ద నాలాల వెడల్పు ఎంత ఉందో వారికి తెలియదా మరి ఇప్పుడు వాటిని కబ్జాలు చేసి దర్జాగా షాపులు భవనాలు నిర్మించారు. మరి అధికారులు వారిపై ఎందుకు నోటీసులు ఇచ్చి వాటిని తొలగించడం లేదు చెప్పాలి అదేవిధంగా ప్రభుత్వ అసైన్మెంట్ భూముల్ని కబ్జాలు చేస్తున్న రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు. వారు కూడా చెప్పాలి ప్రభుత్వ భూములు కాపాడేది రెవెన్యూ అధికారులే కదా మరి టౌన్ లో గాని గ్రామాల్లో గాని మరి కబ్జాలకు గురవుతున్న అధికారులు ఏమి చర్యలు తీసుకున్నారు వారిపై చెప్పాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మునిసిపల్, ఇరిగేషన్ అధికారులు కలిసి జహీరాబాద్ పట్టణంలో అక్రమంగా నాళాలపై నిర్మించిన వాటిని తొలగించాలని అందుకే హైడ్రా కమిషనర్ కి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో లేఖ రాయడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా భక్తిశ్రద్ధలతో భవానీ మాత మహేశ్వరి మాతల పల్లకి సేవ

**జహీరాబాద్, అక్టోబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** పురపాలక పరిధిలోని హొతికే గ్రామ శివారులో గల సత్వార్ గుండేరావు జామ తోటలో వెలసిన భవాని మాత మరియు మహేశ్వరి మాత మందిరమునందు ప్రతి సంవత్స రానుసారము ఈ సంవత్సరము కూడా విశ్వా వసు నామ నామ సంవత్సరము పౌర్ణమి రోజున ప్రజల యొక్క భాధా నివారణార్థం మరియు లోక కళ్యాణార్థము కుడంబల్ ఆయిచేఉదయం మేలుకొలుపు కార్యక్రమం ఆ తర్వాత పూజా అభిషేకము నిర్వహించ బడింది. ఇట్టి కార్యక్రమము కుడంబల్ ఆయి సమక్షంలో శ్రీమంత్ పూజారిచే నిర్వహించబడినది మధ్యాహ్నం మూడు గంటలకు భవాని మాత పల్లకి సేవ నిర్వహించ బడినది. తదుపరి తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము వితరణ చేయ బడినది ఇట్టి కార్యక్రమంలో శ్రీమంత్ పూజారి డిఎం పౌరసరాఫరాల శాఖ సంగారెడ్డి జిల్లా అధికారి అయిన అంబదాస్ రాజేశ్వరరావు గడ్డం జనార్ధన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు జహీరాబాద్ ,బిజెపి రాష్ట్ర మహిళా నాయకు రాలు అరుణ కౌలాస్ ,అప్పం ప్రభు , సగ్గ%శీ% శ్రీనివాస్, నరసింహారెడ్డి ,మెదక్ సుధాకర్, ముప్పిడి సాయిరాం ,బెజగంసత్యనారాయణ, బెజగం మల్లేష ,బెజగం లక్ష్మణ,తాండూరు హరి, శ్రీనివాస్ హైదరాబాద్, వీర, అప్పం శంకర్, శ్రీధర్ చేగుంట తదితరులు పాల్గొన్నారు .తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి మరియు కర్ణాటక మహా రాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పల్లకి సేవను విజయవంతం చేశారు.





## రాజకీయాల్లో మార్పుకు యువతకు ముందుండాలి..

**- హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షులు సాయి గణేష్**



**పరిగి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** మన దేశంలో యువత శక్తిని చాలా రాజకీయ పార్టీలు తప్పుడు విధంగా వాడుతున్నాయని, ఎన్నికల సమయంలో యువతను సమావేశాలు ఏర్పాటు చేయడానికి, సభల్లో ముందుంచడానికి, పార్టీ బలాన్ని పెంచడానికి మాత్రమే ఉపయోగిస్తారని, కానీ నిజానికి, యువతలో స్ఫూర్తి, ఉత్సాహం, కొత్త ఆలోచనలు ఉంటే, వాటిని సమాజానికి, ప్రజలకు నిజమైన సేవ చేయడానికి ఉపయోగించాలని హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షులు సాయి గణేష్ అన్నారు. బుధవారం మీడియా తో సాయి గణేష్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో స్వతంత్రంగా, సానుకూల దిశలో రావాలని, కేవలం పదవులను పొందడం కోసం కాకుండా, నీతిమంత, సమర్థ నాయకత్వం, ప్రజల సంక్షేమం కోసం రాజకీయాల్లో అడుగుపెట్టాలని, యువ శక్తి సరిగా ఉపయోగిస్తే, అవినీతి, అప్రజాస్వామికత, నిర్లక్ష్యంతో కూడిన రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకురావచ్చని అన్నారు. సంఘంలో, గ్రామంలో, నగరం లో యువత ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, ప్రత్యక్షంగా పరిష్కారం కోసం ముందుకు వచ్చిరాజకీయాల్లో చురుకైన భాగస్వామ్యం అవ్వడం వలన వాళ్లను వాడుకునే ప్రయత్నాలను నిరోధిస్తూ వారి శక్తిని దేశ సమాజ అభివృద్ధికి అనుకూలంగా మార్చవచ్చని, రాజకీయాల్లో యువత రావడం, మార్పు తీసుకురావడం అవసరం అన్నారు. యువతే సమాజానికి, దేశానికి నిజమైన నాయకత్వాన్ని, కొత్త ఆలోచనలను అందించగలదని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పదిలం

**- రెండేళ్ల క్రితమే రాజీనామా చేసిన వ్యక్తితో మాకేంటి సంబంధం**

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి**



**తాండూరు అక్టోబర్ 8 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పదిలంగానే ఉన్నారని ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండలాధ్యక్షుడు వీరేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం రోజు వందల సంఖ్యలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు అనడం నిజం కాదన్నారు. రాష్ట్రంలో అధికారంలో లేకపోయినా తాండూరు ఎమ్మెల్యే కాకపోయినా మా కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోనె కొనసాగుతున్నార న్నారు. ఇన్నాళ్లపాటు పార్టీలో ఉండి ఇప్పుడేలా పార్టీ మారుతారని ప్రశ్నించారు. రెండేళ్ల క్రితమే మా పార్టీతో సంబంధాలు తెంపుకున్న ప్రవీణ్ గౌడ్ అనే వ్యక్తి కాంగ్రెస్ కనుసన్నల్లో నే ఉన్నాడన్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీని వీడాడు అనడం సమంజసం కాదన్నారు. ఆ రెండు గ్రామాల్లో కూడా మా కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారని గుర్తు చేశారు. కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అల్లిక రాజకీయాలు మా ముందర చెల్లవని కొట్టిపరేశారు.

## కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ ఇండస్ట్రీ ఏరియాలో " నాసెన్స్ ల్యాబ్ కంపెనీ"లో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ కాంట్రాక్ట్ లో రాజ్ కుమార్, నవీన్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి నాసెన్స్ ల్యాబ్ కంపెనీ లో పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల పనిచేస్తున్న రాజ్ కుమార్, నవీన్, కంపెనీ ల్యాబ్ నుంచి మానేయడం జరిగింది... ఇద్దరు కార్మికులకి, ఒక్కనెల వేతనం, మొత్తం 18000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు మీనాక్షి సర్వీస్ కాంట్రాక్ట్ ర్ ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" కాంట్రాక్టర్ వద్దకు బయలుదేరి పలుమార్లు చర్చించి కార్మికులు, రాజ్ కుమార్, నవీన్‌కి రావలసిన ఒక నెల వేత్తనం18000/- రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాంపేట్ ముద్దుబిడ్డ ఆపద్బాంధవుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాజేశ్వరి వృద్ధుల అనాధ ఆశ్రమం నందు ఎం శ్రీనివాస్ (ఆటో) ఆధ్వర్యంలో కే ఎస్ ఆర్ తనయుడు కొలన్ తరుణ్ రెడ్డి మరియు మన్నే మహేష్ యాదవ్ అన్నదాన కార్యక్రమములో పాల్గొని వారి యోగ క్షేమాలు తెలుసుకొని. వారి చేతుల మీదుగా వృద్ధులకు అన్నం వడ్డించడం జరిగింది. తండ్రికి తగ్గ తనయుడుగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో గౌస్, సురేష్ నాయక్, ప్రసాద్ గౌడ్, బాలకృష్ణ, సుధాకర్, మిర్చి, భూషణం, మధు, గోపాల్, సత్యవతి, వరలక్ష్మి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**






**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):** జిల్లాలో సమాచార హక్కు చట్టం-2005పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా జిల్లాస్థాయి అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించినారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా బుధవారం కలెక్టరేట్లోని సమావేశము హాలు నందు జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టంలో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉండాలని, ప్రతి దరఖాస్తుకి సమాధానాన్ని ఇవ్వడం సులబమవుతున్దన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బందికి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. డిఆర్ఓ మంగీ లాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార సమాచార హక్కు చట్టంపై అవగాహనా కలిపించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ వాసు చంద్ర, డిప్యూటీ కలెక్టర్లు (ట్రైనీ) చంద్ర కిరణ్, పూజ, వివిధ జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందన

**- స్పందించిన ఆర్అండ్ బి అధికారులు,**

**- మహమ్మద్ లాల్ అహ్మద్, బషీర్ భాయ్,కృషి,**


**- సాహసం చేసి ద్విచక్ర వాహనాలను పంపిన ఇంతియాజ్,ఆరిఫ్,అఖిల్, అంజాద్, నందు, శ్రీకాంత్,**


ప్రజాజ్యోతి

08 Oct 2025 - Page 7

తెగిన తాత్కాలిక వంతెన వాహనదారుల అవస్థలు.

- పట్టించుకోని ఆర్అండ్. బి అధికారులు.
- అవస్థలు పడుతున్న జనం మండల కేంద్రానికి రాకపోకలు బంద్.
- పేరుకే సర్వేలు ప్రకటనలు...?
- పట్టించుకొనే వారె కరువు.





**ధారూర్ అక్టోబర్ 08(ప్రజా జ్యోతి) :** కోట్ పల్లి ప్రాజెక్ట్ తెగిన తాత్కాలిక వంతెన వాహనదారుల అవస్థలు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు అనే శీర్షికతో ప్రజా జ్యోతి దినపత్రికలో వెలువడిన వార్తకు గ్రామస్తులు మహమ్మద్ లాల్ మహమ్మద్ ఆర్అండ్ బి అధికారుల దృష్టికి తీసుకుపోయి కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు పై రాళ్ల మట్టి ఇసుక వేసి రాకపోకలు పున ప్రారంభించారు.దీంతో రాకపోకలు పున ప్రారంభించడానికి సహకరించినందుకు ఆర్ అండ్ బి అధికారులకు మహమ్మద్ లాల్ అహ్మద్, ద్విచక్ర వాహనాలను అటు నుండి ఇటువైపుకు ఇటునుండి అటువైపుకు పంపించిన యువకులను వాహనదారులు అభినందించారు.

# ఆహ్లాదకర వాతావరణానికి అంకురార్పణం...



**- బిఆర్ఎస్ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా నూతన పార్క్ ప్రారంభోత్సవం.**

**- ఎస్ఎన్డీపీ పనులతో ముంపు తీవ్రతను తొలగించి ఆహ్లాదకర పార్క్‌ను ఏర్పాటుచేయడం సంతోషంగా ఉంది: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజాజ్యోతి) :** 132 - జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ లో 12.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన కాలనీ పార్క్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి హోమ్స్ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక వసతులు కల్పించామని, రానున్న రోజుల్లో కూడా గోదావరి హోమ్స్ ను అన్నీ విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి, డిప్యూటీ కమిషనర్ నరసింహ, డీఈ పాపమ్మ, టిపీవో మధు, వాటర్ వర్క్స్ మేనేజర్ శివ ప్రసాద్, గోదావరి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, అరుణా రెడ్డి, శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామన్ సర్వీస్ సెంటర్లో అడ్డగోలు వసూళ్ళు

**- ప్రభుత్వం నిర్దేశించిన రుసుము అక్కడ వర్తించదు - అంతా నిర్వాహకుడు శంకరే నిర్ణయిస్తాడు**

**- పని చిన్నదైనా రేటు పెద్దగా ఉంటుంది - క్రిమినల్ కేసు నమోదు చేయాలి**





**మేడ్చల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** వసూళ్ల దందాకు మేడ్చల్ పట్టణంలోని కామన్ సర్వీస్ సెంటర్ తెరలేపిందా అంటే అవుననే చెప్పాలి. ప్రజాపాలన అంటూ ప్రభుత్వం అనేక రకాల సేవలను ప్రజలకు సరళతరం చేస్తూ అందుబాటులో ఉండే విధంగా కామన్ సర్వీస్ సెంటర్‌లు అందుబాటులోకి తెచ్చింది. మేడ్చల్ కామన్ సర్వీస్ సెంటర్లో పలు సేవలకై ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు క్షేత్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయి. సదరు నిర్వాకుడు అక్కడ సేవలు పొందేందుకు వచ్చిన ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బులను డిమాండ్ చేస్తాడని తన ధనదానికి బలైన బాధితులు మండిపడుతున్నారు. ఆధార్ కార్డులో మార్పులు లేదా కొత్త కార్డు అప్లికేషన్ తీసుకోవడానికి నెలల తరబడి తిప్పించుకుంటాడని ఎందరో మేడ్చల్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొత్త ఆధార్ కార్డు అప్లికేషన్ లో ఏదైనా చిన్నపాటి లోపం ఉంటే అందుకు రూపాయలు పదివేల నుండి 50 వేల వరకు తీసుకున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాక సమయపాలన లేకుండా కామన్ సర్వీస్ సెంటర్‌ను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ ఏడాది జనవరి 16న మేడ్చల్ పట్టణంలో నివాసముండే కన్నయ్ అతని కోడలు పీనా కొరకు కొత్త ఆధార్ కోసం అప్లికేషన్ పెట్టుకోగా ఒక డాక్యుమెంట్ లేదని రూ. 10వేలు ఇస్తేనే పని జరుగుతుందని లేదంటే ఎక్కడికి వెళ్లినా ఆధార్ కార్డు రాదని తెలప డంతో బాధితులు సదరు కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు శంకర్‌కు 10వేలు చెల్లించామని మీడియాకు తెలిపారు. డబ్బులు తీసుకొని 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఆధార్ కార్డు మాత్రం ఇవ్వలేదని బాధితులు మండిపడ్డారు. ఎప్పుడు అడిగినా మీ ఆధార్ కార్డు వస్తుందని చెప్పేవా డని బాధితులు చెప్పారు. ఇదే విషయంపై బుధవారం మేడ్చల్ తాసిల్దార్ కార్యాలయంలో బాధితులు సదరు కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. సంబంధిత శాఖ అధికారులు సదరు నిర్వాహకుడి లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**పని చిన్నదైనా రేటు పెద్దగా ఉంటుంది :** మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాకుడు శంకర్ ఫీవల కోసం వచ్చిన ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తాడని పలువురు బాధితులు చెబుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కాకుండా ఆయన ఎంత చెబితే అంత చెల్లించాల్సిందేనని, లేదంటే రోజుల తరబడి తిప్పించుకుంటాడని పలువురు స్థానికులు ఆయనపై ఆరోపణలు చేశారు. నిమిషాల్లో జరిగే పనికి కూడా ఏదో సాకు చెబుతూ డబ్బులు తీసుకునేవాడని స్థానికులు అంటున్నారు. సదరు వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**క్రిమినల్ కేసు నమోదు చేయాలి :** సాదాసీదా వ్యక్తులే టార్గెట్ గా, సామాన్య ప్రజల నుండి చిన్నపాటి సేవల కొరకు వేల రూపాయలు దండుకున్న సదరు ఆధార్ సెంటర్ నిర్వాహకుడైన శంకర్ పై పోలీస్ అధికారులు సుమోటోగా క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అతనిపై సమగ్రమైన విచారణ జరిపి బాధితులకు పోలీసు అధికారులు న్యాయం చేయాలని పలువురు బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసు అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపడితే ఎన్నో నిజాలు వెలుగులోకి వస్తాయని పలువురు స్థానికులు కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ దళిత మంత్రి అట్లూరి లక్ష్మణ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన దళిత సంక్షేమ సంఘం - క్షమాపణ చెప్పాలని డిమాండ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజాజ్యోతి) :** మంత్రి పొన్నం ప్రభాకర్ దళిత మంత్రి అల్లూరి లక్ష్మణులు కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భుదాల అమర్ బాబు సూరారం అంబేద్కర్ భవన్ అంబేద్కర్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ దళిత మంత్రి అట్లూరి లక్ష్మణ్‌పై చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితంగా ఉన్నాయని దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలియజేశారు లక్ష్మన్ను కించ పరిచే విధంగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా కులాల అహంకారం పోలేదని అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని ఈ నిరసన కార్యక్రమంలో అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు అభి జేమ్స్ దళిత సంఘం నాయకులు కూకట్పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు బెల్ ఎంప్లాయిస్ దళిత నాయకుడు సామ్రాట్ తదితరులు అంబేద్కర్ వద్ద నిరసన తెలియజేసి మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా సహించమని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..!

**- పూడూరు మండలం మేడిపల్లి కలాన్ బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరికలు**





**పరిగి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** పూడూరు మండలం మేడిపల్లి కలాన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వెంకట రెడ్డి, ఇంద్రా రెడ్డి, తెలుగు నర్సింహులు, బాలరాజు, శ్రీకాంత్, అనుక్, పత్తి వెంకటేష్ తదితరులు సహా సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ "ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మాకు ఆకర్షితులైనందున నేడు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నామని అన్నారు. పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే టిఆర్ఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో, ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపుతున్న చొరవ మాకు ఎంతో ప్రేరణనిచ్చిందని అందుకే ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం అని తెలిపారు.

## ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):** ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీలో గల సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులతో కావలసిన మౌలిక సదుపాయాలు, వివిధ సౌకర్యాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణ నిమిత్తం వచ్చిన విద్యార్థులకు ఆధునాతన సాంకేతికలో పట్టు సాధించే విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏటీసీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఏటీసీలో ఫర్నిచర్ లేని పరిస్థితిని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపోను కుర్చీలను సమకూరుస్తానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ సందర్శనలో భాగంగా ఏటిసి ఇంచార్జ్ ఎస్.ఎం. సరూష్, ప్రిన్సిపాల్ నరేంద్రబాబు, ఏటి సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడుగావుంటానని తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127డివిజన్ రంగ రెడ్డి నగర్ పరిదిలోని నెహ్రూ నగర్ నూతన కమిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికైన సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమంతన్న కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి, "తాను ఎల్లప్పుడూ కాలనీ మరియు నియోజకవర్గ అభివృద్ధికి తోడుగావుంటాను" అని తెలిపారు. అలాగే కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పి.భాస్కర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ సుల్తాన్, అజీమ్, సలీం, అబ్దుల్లా, మహబూబ్, గౌస్, పాషా, అల్లు, బాబు, అబ్బు, రేబాన, సమీర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాదిగలకు క్షమాపణలు చెప్పాలి.... బొర్ర రవి




**బాలాపూర్ అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాదిగలకు వెంటనే క్షమాపణ చెప్పాలని బాలాపూర్ ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జి బొర్రా రవి అన్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ మండల పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మౌనం వహిస్తే అణగారిన వర్గాల ఐక్యతకు భంగం కలుగుతుందనీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ నీ ఉద్దేశించి దున్నపోతు అంటూ వాక్యానించి అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఇలాంటి అహంపూరిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. దళితులు, బలహీన వర్గాల మధ్య దూరం పెంచే వాక్యాలు చేయడం సరికాదని తప్పును సరిసిద్దుకునే విధంగా వెంటనే మంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయవల్సి వస్తుందని ఆయన డిమాండ్ చేశారు.

## ఈవీఎం గోదాముకు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, అక్టోబర్08, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బి. సత్యప్రసాద్ జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు.ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం






జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ , ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

## సాయి స్వస్థ వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో పుట్టుకతో వచ్చే హృదయ సంబంధ వ్యాధుల నిర్ధారణ శిబిరం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 08,ప్రజాజ్యోతి
జగిత్యాలలో సాయి స్వస్థ వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో పుట్టుకతో వచ్చే హృదయ సంబంధ వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ పాల్గొని






కార్యక్రమాన్ని ప్రారంభించారు గుండె సంబంధించి సమస్యలను 2డి కో ద్వారా పరీక్షించి చికిత్స అవసరం ఉన్న వారిని సిద్దిపేట లోని శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స అందించనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గుండె ఆపరేషన్లు చాలా ఖర్చుతో కూడుకున్నవని పేద ప్రజలు ఆపరేషన్లు చేయించుకునెంత స్తోమత ఉండదని అన్నారు.ఈ పరిస్థితుల్లో సాయి స్వస్థ వెల్ నెస్ ఆధ్వర్యంలో గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సత్య సాయి వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంకు సమీపంలోని కొండపాకలోని వారి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా వైద్య పరీక్షలు,ఆపరేషన్లు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకుగాను ఆ సంస్థ నిర్వాహకులను, స్థానిక సాయి స్వాతంత్ర వెల్ నెస్ సెంటర్ బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో పాటుగా కొండపాక ఆసుపత్రి నిర్వహణ ప్రతినిధి శర్మ,ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా. హేమంత్, డా. శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్, జగిత్యాల సాయి స్వస్థత వెల్ నెస్ సెంటర్ ప్రతినిధులు కోటగిరి శ్రీనివాస్, పాల్తెపు భూమేశ్వర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

తంగళ్ళపల్లి అక్టోబర్ 8:(ప్రజా జ్యోతి)
తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన వనం మహేష్ అనే యువకుడు మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకునేందుకు ప్రయత్నించగా విధులలో వున్నా తంగళ్లపల్లి కానిస్టేబుల్ ప్రశాంత్ గౌడ్ సమయస్ఫూర్తితో స్పందించి అట్టి యువకుడిని సకాలంలో ఆసుపత్రి కి తీసుకెళ్లి ప్రాణాలు కపాడాడు. సమయానికి ఆసుపత్రికి తీసుకు రావడం వలన ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు నిర్ధారించారు. పోలీస్ సిబ్బంది మరియు పలువురు కానిస్టేబుల్ ప్రశాంత్ ను అభినందించారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు గర్హనీయం

చొప్పదండి, అక్టోబర్ 8(ప్రజా జ్యోతి):
భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి దళిత కులంలో పుట్టి రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన సాటి మంత్రి పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చొప్పదండి మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కడారి గంగరాజు ,పట్టణ అధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్ చెప్పారు. బుధవారం వారు మాట్లాడుతూ కుల ,జాతి అహంకారం తో ఒక మంత్రి హెూదాలో ఉండి మరో మంత్రి పై అహంకారం, అసభ్య పదజాలంతో మాట్లాడిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఒకపక్క సమానత్వం అంటూ వేదికలపై ప్రసంగాలు చేస్తున్న పొన్నం దళిత మంత్రి అనే వివక్షతో దున్నపోతు అని వాడు వీడు అని అహంకారంతో చేసిన వాఖ్యలపై వెంటనే



క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల ద్వారా లేఖలు వ్రాసి వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తామని హెచ్చరించారు. కుల బావన, మత అహంకారము తో ఎంత పెద్ద హెూదాలో ఉన్న వారైనా సరే దళితులను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. అలాగే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై అడ్వకేట్ రాకేష్ కిషోర్ బూటు తో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆయనను సుప్రీంకోర్టు బార్ కాన్సిల్ నుండి శాశ్వతం తొలగించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు భవిషత్తు లో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మాజీ ఎంపీటీసీ తోడేటి రత్నం, రిటైర్డ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య , కడారి రాజలింగం , మాచర్ల ఓదయ్య , కొలపురి ప్రభాకర్, కొత్తూరి నరేందర్, కళ్లేపెల్లి ప్రశాంత్ ,వడ్లూరి రవి, కళ్యాణ్, పెద్దెల్లి అనిల్ , గాసికంటి మహేష్ , ఈదునూరి రామ రావు ,వడ్లూరి శశి కుమార్ , అనంతుల నరేష్ , ఏలగుర్తి రాకేష్ ,పోగుల రాజు ,కళ్లేపెల్లి రీషి ,గజ్జెల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం బోధన"కు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)
ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు కఠినమైన అంశాలు, పాఠాలు నేర్పించాలని జిల్లా కలెక్టర్



పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. జడ్పీహెచ్ఎస్ లో "బుధవారం బోధన"లో భాగంగా పదవ తరగతి విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు. ఆంగ్ల పాఠం నేర్చుకుంటుండగా ప్రతి విద్యార్థితో ఆంగ్ల పాఠాన్ని చదివించారు. పాఠాలు చదవడంలో మెళకువలు నేర్పారు. అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో బుధవారం బోధన పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కఠినమైన సబ్జెక్టులను నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఇంగ్లీష్ సమర్థవంతంగా నేర్చుకోవడానికి చక్కటి వేదిక అని తెలిపారు. విద్యార్థులు కష్టతరమైన పాఠం పట్ల బుధవారం బోధనలో దృష్టి పెట్టాలని, శ్రద్ధ, అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలల్లోని తరగతి గదులు, వంటగది, విటమిన్ గార్డెన్ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న చిన్నారులతో మాట్లాడి భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. నగునూరు అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. అంగన్వాడీలో భోజనం చేస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లల హాజరు, నమోదు, గర్భిణీ, బాలింతల సంఖ్య వంటి వివరాలు అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి పిల్లల హాజరు పెంచాలని ఆదేశించారు.నగునూర్ "పల్లె దవాఖాన"ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవల పట్ల గ్రామస్తులందరికీ అవగాహన కల్పించి, నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ ఉన్నారు.

## ఎల్లారెడ్డిపేట బిజెపి పార్టీలోచేరికలు

### అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి....

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పలు గ్రామాల యువకులు బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డివేణు గోపి సమక్షంలో వందమంది కార్యకర్తలు కండవాగప్పి పార్టీకి లోకి ఆహ్వానించాడు .ఈ సందర్భంగా రెడ్డి వేణు గోపి



ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని కార్యకర్తలకు సూచన చేశారు. మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట నుండి అల్లం నవీను ,లింబాద్రి ,ప్రవీణు , శ్రీనివాస్ రెడ్డిని, చందన రామకృష్ణ ,పెద్దవేని వెంకట్ ,బుగ్గ రామేశ్వరం తండా కి చెందిన భాను శ్రీధర్ ,అరవిందు, రాజేష్ ,భూక్య మహేష్ ,బోనాత్ మా లక్ష్మి, కు పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, గంటా బాలకృష్ణ ,నంది నరేష్ ,దాసరి గణేష్, చందుపట్ల లక్ష్మారెడ్డి, బాలకిషన్, నంది నరేష్ ,దాసరి గణేష్, రాజిరెడ్డి ,రవీందర్ నాయక్, కృష్ణ హరే కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులు చే హరిత హారము

గంభీరావుపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి )
గంభరావుపేట మండలంలోని కొత్తపెల్లి లో వ్యవసాయ కళాశాల విద్యార్థులచే హరితహార కార్యక్రమాన్ని నిర్వహించారు .గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడం వాతావరణ పరిరక్షణ పైన అవగాహన పెంచడం లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టారు .విద్యార్థులు గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు .వరి పంటల సాగు పైన క్రిమిసంహారక మందులపైన రైతులకు సూచన చేశారు. హరితహారం ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్న తరుణంలో మన వంతు బాధ్యత విజయవంతం చేద్దాం. ఈ




కార్యక్రమంలో గ్రామస్తులు ,సెక్రెటరీ సాయికుమార్, వ్యవసాయ విద్యార్థులు కే మనోజ్ కుమార్ ,మహేష్, కె ఆదిత్య ,అభి దీక్షిత్ ,సిద్ధార్థ ,ఆదిత్య ,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం కి దళితుల నిరసన సెగ

జమ్మికుంట, అక్టోబర్08 ( ప్రజాజ్యోతి ):
మంత్రి పొన్నం ప్రభాకర్ కి వ్యతిరేకంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో దళిత నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ "దున్నపోతు" అంటూ అడ్లూరి లక్ష్మణ్ పై చేసిన వ్యాఖ్యల పై బహిరంగ క్షమాపణ తెలుపాలని దళిత నాయకులు మోలుగు దిలీప్, పాతకాల రమేష్, కోలుగూరి నరేష్ డిమాండ్ చేశారు. సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించక పోవడం ఏంటని ప్రశ్నించారు.. ఒక పక్క సమానత్వం అంటూ వేదికలపై ప్రసంగాలు చేస్తున్న పొన్నం దళిత మంత్రి అనే వివక్షతో దున్నపోతు అని వాడు వీడు అని అహంకారంతో చేసిన వాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు..ఈ నిరసన కార్యక్రమంలో దళిత నాయకులు మోలుగు దిలీప్, మంద



రాజేష్, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, కోలుగూరి నరేష్, ఎల్కపల్లి నాని, బండారి ప్రశంత్, జక్కే ప్రేమ్, ఎర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బ తిన్న వరి పంట పరిశీలన

మానకొండూర్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)
మానకొండూర్ మండలం లోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో బుధవారం కంకినల్లి ఉధృతి ఎక్కువగా ఉన్నదని ఏఈవో వంశీకృష్ణ రెడ్డి,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా స్థానిక వరి పంటలను పరిశీలించారు. వరి లో ఎక్కువగా సన్న రకాలకు ఎక్కువగా ఆశిస్తున్న కంకి నల్లి ని గుర్తించారు. నివారణ చర్యలు చేపట్టాలని క్రింది సిఫార్సులు చేశారు. కంకినల్లి: ఈ పురుగు ఆకుల మధ్య ఈ నెల పై లేదా నాకు మట్ట లేదా కాండం మీద గోధుమ రంగు నల్లటి మచ్చలు, వెన్నులు వంకర తిరగడం లేదా పాక్షికంగా బయటికి రావడ%శీ%, గింజ తయారీ దశలో గింజల మీద గోధుమ లేదా నల్ల మచ్చలు ఏర్పడతాయి. గింజలు పాలు పోసుకోక తాలు గింజలు ఏర్పడతాయి . ఉధృతికి దోహదపడే కారణాలు: పగటి ఉష్ణోగ్రతలు 28 -30 డిగ్రీస్ సెల్సియస్ అధిక తేమ అధిక ఉష్ణోగ్రతలు బెట్ట పరిస్థితులు వల్ల కంకినల్లి ఎక్కువగా ఆశిస్తుంది.నివారణ చర్యలు: స్పైరోమె సిఫిన్ 1మి. లీ/లీ నీటికి మరియు ప్రోపికోనజోల్ -1మి. లీ/లీ నీటికి రెండుసార్లు 15 రోజుల వ్యవదిలో పిచికారి చేయాలి అని ఏ ఈ ఓ వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ పంట పరిశీలనలో పెంచాల రాజయ్య, ఆకుల సంజీవరావు, బీరం మల్లయ్య, మంద అంజయ్య, గొల్లెన సదయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



## వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం..

### బి చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు..

ముస్తాబాద్ :అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్మట రాజయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కావడం వల్ల లివర్ కిడ్నీ వ్యాధులతో బాధపడుతూ ప్రతిమ హాస్పిటల్లో చికిత్స చేయించుకుంటున్నాడు ఆర్థిక పరిస్థితి బాగోలేక నిరుపేద కుటుంబానికి ముగ్గురు ఆడపిల్లలు వారి యొక్క పరిస్థితిని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమటి రాజమల్లు వారి పరిస్థితిని గమనించి గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వర రావు.తెలపడంతోనే మంచి మనసుతో వైద్య ఖర్చులకోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు,



## ఈవీఎం గోదాం తనిఖీ

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)
జిల్లా కేంద్ర%శీ% కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదా%శీ%ను బుధవారం డిఆర్ఓ బి. వెంకటేశ్వర్లు రాజ కీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం



ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదా%శీ% వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నా%శీ%పల్లి శ్రీనివాస్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ అలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై పిఓ, ఏపిఓ లకు శిక్షణ.

సత్తుపల్లి అక్టోబర్08(ప్రజా జ్యోతి)

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై సత్తుపల్లి మండలంలో పిఓ, ఏపీఓలకు పి ఓ టి సంబోజు మధుసూదనా చారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాలలో సుమారు 270 మందికి ఉద్యోగ, ఉ



పాధ్యాయులకు మొదటి విడతగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచుల ఎన్నికల నియమ నిబంధనలు,పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన, కౌంటింగ్ విధానం ప్రక్రియను, క్షుణ్ణంగా వివరించారు. ఎన్నికల లో పాల్గొనే అధికారులు ఈరోజే పోస్టల్ బ్యాలెట్ ను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని తెలియజేశారు. ఎలక్షన్ డ్యూటీ లో ప్రతి ఒక్కరూ విధివిధానాలు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమావళి సక్రమంగా జరిగేటట్లు చూడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకులనే గెలిపించండి

**మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు**

సత్తుపల్లి అక్టోబర్08(ప్రజా జ్యోతి)

ప్రజలతో అంటిపెట్టుకొని ఉండేవారినే స్థానిక ఎన్నికల్లో గెలిపించుకోవాలని సీపీఐ( ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లాకార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు తాటి రాజు అధ్యక్షతన సత్యంపేటలో జరిగిన ఎన్నికల జనరల్ బాడీ జరిగింది.ఈ సందర్భంగా గోకినేపల్లి వెంకటేశ్వర రావు



మాట్లాడుతూ స్థానిక సంస్థలకు వచ్చే నిధులను దుర్వినియోగం,అవినీతి లేకుండా వినియోగించి నప్పుడే పల్లెలు కళకళలాడతాయని అన్నారు. నిస్వార్థంగా పనిచేసేవారినే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని కోరారు.పెత్తందారులకు అవకాశం ఇవ్వొద్ద న్నారు.ప్రజలకు స్థానిక పాలనలో భాగస్వాములను చేయడం బూర్జువా పాలకులకు ఇష్టం ఉ ండదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎ. వెంకన్న,జిల్లానాయకులు గంటా శ్రీను,లాజరు,అమర్లపూడి శరత్,కొర్సా వెంకటేశ్వర రావు,ఒగ్గు నాగిరెడ్డి, దుంపా రాఘవులు,నాగ ప్రసాద్,తాటి దేవి తదితరులు పాల్గొన్నారు.
పార్టీ బలపరిచే అభ్యర్థులు సత్తుపల్లి జడ్పీటీసీ గా తాటి దేవి,రుద్రాక్షపల్లి ఎంపీటీసీ గా ఒగ్గు నాగి రెడ్డి,సర్పంచ్ గా గంటా శ్రీను,కాకర్లపల్లి ఎంపీటీసీ బొజ్జా విశ్వనాథం,సర్పంచగా నడికుదురు భాస్కరరావు లను అభ్యర్థులుగా పోటీలో పెడుతున్నట్లు ఆపార్టీ నాయకులు వెల్లడి చేశారు.మిగతా స్థానాల్లో అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామన్నారు.

## తాళ్లూరి పల్లవి నీ అభినందించిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డ్ అందుకున్న పల్లవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్




టాపర్ గా నిలిచిన తాళ్లూరి పల్లవి,పల్లవి తల్లిదండ్రులను అభినందించిన మంత్రి తుమ్మల పల్లవి నీ ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు బాగా చదవాలని మంత్రి తుమ్మల అన్నారు.

## టెలిగ్రామ్ యాప్ క్లిక్ తో రూ.1.25 లక్షలు మాయం

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి

పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన మాలోత్ పవన్, తన సెల్ఫోన్లో వచ్చిన టెలిగ్రామ్ యాప్ను పలుమార్లు క్లిక్ చేయడంతో రూ.40 వేలు, మరోసారి రూ.20 వేలు చొప్పున మొత్తం రూ.1.25 లక్షలు తన ఖాతాలోంచి పోగొట్టుకున్నాడు. దీంతో పవన్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సైబర్ క్రైమ్ కింద కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సురేష్ తెలిపారు.



## బీజేపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్

### డివిజన్ నాయకులతో ముఖ్య సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక కేంద్ర ఎన్నికల కమిషన్,బీజేపీ ప్రభుత్వ చీకటి ఒప్పందాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్ల చోరీ అంశంపై ప్రజలకు



అవగాహన కల్పించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ కోరారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఖమ్మం పట్టణ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దె చోడ్ ఉద్యమ పిలుపుల భాగంగా ఏఐసీసీ ఆదేశానుసారము టిపిసిసి సూచన మేరకు ప్రతి డివిజన్ నుండి 100 సంతకాలకు తగ్గకుండా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒక వ్యక్తికి ఒక ఓటు అనేది రాజ్యాంగానికి మూల స్తంభం అని ఈ వ్యవహారంలో తీసి ఆ నిర్వచించడం లేదని ధ్వజమెత్తారు.స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. బీహార్ లో ఓటర్ల లిస్ట్ లో జరిగిన అవకతవకలను ప్రజలకు వివరించాలని కోరారు.అంతే కాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనరిటి నాయకులు రబాని ,జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ గౌజ్ , నగర మైనరిటి అధ్యక్షుడు అబ్బాస్ ,ఖమ్మం ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షుడు యశ్వంత్ ,ఖమ్మం నగర డివిజన్ ప్రెసిడెంట్స్ రమేష్ ,శ్రీనివాస్ ,కనకరాజు ,పూర్ణచంద్ ,మహమూద్ ,వెంకటయ్య,సుగుణ ,కృష్ణ ,రమేష్ ,రవి ,రాజీ ,ప్రవీణ్ ,ప్రసాద్ ,యాకూబ్ పాషా ,అబ్దుల్ అహద్ ,జని ,జహీర్ ,శ్రీనివాస్ ,వీరయ ,జనిమియ ,శ్రీనివాస్రావు ,నరేందర్ ,చంద్రశేఖర్ ,రియాజ్ ,గజ్జి సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎన్నికల సందర్భంగా
బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణ పై ఆయన అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతను సమన్వయంతో నిర్వర్తించాలని సూచించారు. ఎక్కడ నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎంసీసీ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, వాటి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సెన్సిటివ్ , హైపర్ సెన్సిటివ్ కేంద్రాలను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. మండల కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలపై సంబంధిత సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి అభ్యర్థులు తమ నామినేషన్ ఫారాలను ముందుగానే తనిఖీ చేసుకునే సౌకర్యం కల్పించాలని సూచించారు.
రిటర్నింగ్ ఆఫీసర్లు స్వీకరించిన నామినేషన్లను అదే రోజు టీ బి పోల్ సైట్లో అప్లోడ్ చేయాలని, ప్రతి రోజు సాయంత్రం కల్లా రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్లు (మండల ఎం సి సి నోడల్ అధికారులు) ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాల నివేదికలను సేకరించి జిల్లా నోడల్ అధికారులకు పంపాలని





సూచించారు. జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ సంబంధిత ఆర్డీవో / సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు. తుది అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత బ్యాలెట్ పేపర్ తయారీ ,ముద్రణను తెలుగు వర్ణమాల క్రమంలో స్పష్టంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి భద్రంగా ఉంచాలని ఎంపీడీఓలను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి ఎస్ హెచ్ ఓ / సి ఐ ల నుండి అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు.
నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు జరగనుందని, అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 13న అప్పీల్ స్వీకరణ, అక్టోబర్ 14న అప్పీల్ విచారణ జరగనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉండగా, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, చట్టబద్ధంగా, సమన్వయంతో నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నోడల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

స్థానిక స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ ఫీలింగ్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీనిపై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉ






పయోగపడుతుందని అన్నారు.పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించే పోలీస్ పెట్రోల్ బంక్ కు మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షించారు.వినియోగదారులు తప్పకుండా పోలీస్ పెట్రోల్ బంక్ ను సందర్శించి పోలీస్ సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హెచ్పి హెచ్పి పే యాప్ ద్వారా నగదు చెల్లింపులు జరిపితే డిస్కౌంట్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్,నఫ్సాద్ .టి.ఎన్. వరంగల్ టి.ఓ హెచ్ పి సి ఎల్ చీఫ్ రీజినల్ మేనేజర్ సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్ బి. రాహుల్ ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్,, అర్ ఐ లు కామరాజు,శ్రీశైలం,సురేష్,సాంబశివరావు,నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ 69వ పాఠశాలల క్రీడలు

- **క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
- **క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో గెలుపొంది జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి**

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి

కొత్తగూడెం ప్రకాశం మైదానం నందు 69 వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈ క్రీడ పోటీలను భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ప్రారంభించిన అనంతరం కలెక్టర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు, క్రీడాకారులకు గెలుపోటములు సహజమని విజేతలైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు, అదేవిధంగా ప్రతి క్రీడాకారుడు క్రీడల ద్వారానే బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని,




క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏ విధమైన సహాయానికైనా డివైఎస్ఓ ద్వారా తనను సంప్రదించాలని క్రీడాకారులను కోరారు, నేడు , రేపు జరిగే పోటీలలో భాగంగా బుధవారం 17 సంవత్సరాల విభాగంలోని బాలబాలికలకు అదేవిధంగా గురువారం 14 సంవత్సరాలలోపు బాల బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో , అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, తరువాత ఉమ్మడి జిల్లా జట్టుతో కలిపి రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ కుమార్ తెలిపారు ,ఈ పోటీలలో డి వై ఎస్ ఓ పరంధామ రెడ్డి, డిసిసిబి సెక్రెటరీ నీరజ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులైన ప్రేమ్ కుమార్, యనమదల వేణుగోపాల్, యుగంధర్, స్టెల్లా, కవిత, వీరన్న, కృష్ణ, పామర్తి శ్రీనివాస్ అంపైర్లు గా వ్యవహరించారు

## కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వైద్యమే సింగరేణి లక్ష్యం

- **ఈఎస్ఐ కోసం సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు**
- **జీఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం కవితనాయుడు**

కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, అక్టోబర్ 8 :

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో సంస్థ ముందుకుసాగుతోందని సింగరేణి జీఎం(పర్సనల్) ఐఆర్ అండ్పీఎం కవితానాయుడు అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలు చేసేందుకు సింగరేణి హెడ్డాఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో కొత్తగూడెం రీజియన్లోని కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ పరిధిలోని కాంట్రాక్టర్లకు, కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థ చైర్మన్, ఎండీ బలరాం చొరవతో సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కల్పించబోతున్నామన్నారు.
ఇందులో భాగముగా ముందుగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియాల నాన్-మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు పైలట్ ప్రాజెక్టు కింద ఈఎస్ఐ సదుపాయం కల్పించటానికి కాంట్రాక్టర్లకు





మరియు కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకం లో సభ్యత్వం పొందుటకు కాంట్రాక్ట్ ఉద్యోగుల నెల జీతం 21,000 లోపు ఉండాలని, అదే విధముగా మొదటి దశ సభ్యత్వ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని, రెండవ దశలో 10 మంది కంటే తక్కువ కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు కూడా అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయం తో పాటు భీమా సౌకర్యం కూడా ఉంటుంది అని కావున ఈ సదుపాయాన్ని కాంట్రాక్టర్ల ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంకా నాన్-మైనింగ్ లో పనిచేస్తున్నపై ఉదహరించిన అర్హతలు కలిగిన కాంట్రాక్టర్లకు మరియు కాంట్రాక్టర్ల ఉద్యోగులువారి సంబందిత నోడల్ అధికారులతో సంప్రదించి ఈ రిజిస్ట్రేషన్సదవకాశాన్ని సద్వినియోగ పరచుకొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు.
అనంతరం ఈఎస్ఐసి అధికారులు మరియు సంబందిత ఏరియాల అధికారులు మరియు సిబ్బంది ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు కాంట్రాక్టర్లకు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల సభ్యత్వాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంబించారు.
ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వై.వి.ఎల్.వరప్రసాద్, జివి మోహన్ రావు, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్, డివై.పిఎం నరేన్ చక్రవర్తి, అధికారులు, కాంట్రాక్టర్లు మరియు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# లక్షణంగా లక్షాపాతిక

మొదటిపేజీ తరువాయి..

చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు,



అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. పండగ సీజన్‌లో వ్యాపారాలు తగ్గడంతో ఆభరణ వ్యాపారులు సైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# మయన్మార్‌లో తీవ్ర విషాదం

మొదటిపేజీ తరువాయి..

పండుగ అని కూడా పిలుస్తారు. మయన్మార్ అంతటా కొవ్వొత్తులు, లాంతర్లు. సామూహిక సమావేశాలు



నిర్వహిస్తారు. ఈ సమావేశం సైనిక నిర్బంధం, రాబోయే ఎన్నికలను నిరసిస్తూ.. అలాగే ఆంగ్ సాన్ సూకీతో సహా రాజకీయ ఖైదీల విడుదల కోసం కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. 2021 తిరుగుబాటులో సైన్యం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి మయన్మార్ అంతర్యుద్ధంలో కొట్టుమిట్లాడు తోంది. అప్పటి నుంచి 5,000 మందికి పైగా పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. అంతర్జాతీయ ఆంక్షల కారణంగా విమానాలు, జెట్ ఇంధన కొరత మధ్య తరచుగా ఆకాశం నుంచి మోర్టార్ తూటాలను జారవిడిచే పారామోటర్ దాడులను సైన్యం ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో కూడా చాంగ్ యు టౌన్‌షిప్‌లో కూడా ఇలాంటి దాడులు జరిగినట్లుగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదించింది. ఇక సైన్యం తిరుగుబాటు తర్వాత మొదటిసారిగా డిసెంబర్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి.

# కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి

నల్గొండ అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి ప్రతినిధి): పత్తి కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా "కపాస్ కిసాన్ యాప్" పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. పత్తి కొనుగోలుకై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా ఏర్పాటు చేసిన "కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించే నిమిత్తం బుధవారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఉద్దేశించి ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత సంవత్సరం రైతులు పత్తిని అమ్మేందుకు ఆన్ లైన్ లో తప్పు బుకింగ్ చేసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ సంవత్సరం అలాంటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు "కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ లో రైతులకు సమస్యలు వస్తే సరైన విధంగా సూచించాలని, ఒక వేళ వారికి కూడా అవగాహన లేనట్లైతే తక్షణమే తోటి ఉద్యోగులు, లేదా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరైన విధంగా స్లాట్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు. "కపాస్ కిసాన్ యాప్" ప్రకారం పత్తి రైతులు అందరు స్లాట్ బుక్ చేసుకోవాలని, అయితే కౌలు రైతులు మాత్రం





రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. రైతులందరూ ఒకేసారి జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు రాకుండా నిర్ణీత షెడ్యూల్ ను రూపొందించాలని, ఇందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద హ్యాండ్ హోల్డింగ్ పర్సన్ ను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పత్తి సేకరణకు, ఆన్లైన్ పత్తి సేకరణకు తేడాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. అన్ని విషయాలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసినట్లయితే రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తి అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్,మద్దతు ధర, పత్తి నాణ్యత ప్రమాణాలు, తదితర వివరాలు తెలియజేసారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పత్తి కొనుగోలుకై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన "కపాస్ కిసాన్ యాప్" గురించి వివరించారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన పత్తిని తీసుకురావాలని, జిల్లా వ్యవసాయ అధికారులు ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 71 శాతం పత్తి పంట బుకింగ్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కాగా గత సంవత్సరం 2024- 25 లో 535766 ఎకరాలలో పత్తి జిల్లాలో పండించగా, 346359 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చింది. ఇందులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1,81,456 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ద్వారా 12742 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. గత సంవత్సరం ప్రభుత్వం పత్తికి 7521/-రూపాయలు మద్దతు ధరను ప్రకటించింది. కాగా 2025 -26 సంవత్సరానికి గాను జిల్లాలో 5,68,778 ఎకరాలలో పత్తి పంట సాగు కాగా 572, 395 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కు రానుందని అంచన వేయడం జరిగింది. ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తికి క్వింటాలుకు 8100 /- రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంవత్సరం పత్తిని కొనుగోలు చేసేందుకు నల్గొండ జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుర్తించింది. 8 నుండి 12 శాతం తేమ మించకుండా రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలి. ముందుగా వ్యవసాయ శాఖ పత్తి పంటలను నమోదు చేస్తుంది. అనంతరం "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. పత్తిని అమ్మిన మొత్తాన్ని పొందేందుకు రైతులు బ్యాంకు, ఆధార్ కార్డుల జిరాక్స్ పత్రాలను, వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. మార్కెటింగ్ శాఖ వరంగల్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, డీఏవో శ్రవణ్ కుమార్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం హామీ

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం దీపావళి లోపల రూ.300 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 13వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను, కళాశాలల బంద్ కార్యక్రమాన్ని అక్టోబర్ 23వ తేదీ వరకు (దీపావళి మరుసటి రోజు వరకు) వాయిదా వేయాలని నిర్ణయించారు. అయితే, దీపావళి నాటికి బకాయిలు విడుదల కాకపోతే.. అక్టోబర్ 23న మళ్లీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని సమాఖ్య స్పష్టం చేసింది. ఇక, దసరా ముందు విడుదల చేసిన రూ.200 కోట్ల బకాయిల్లో సుమారు 70 మైనారిటీ, జనరల్ కళాశాలలకు ఒక్క రూపాయి కూడా అందలేదని సమాఖ్య పేర్కొంది. ప్రభుత్వం వెంటనే నిధుల విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి..

పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని




దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.ఖ

## భారత్ నిర్ణయాలను శాసించలేం

మొదటిపేజీ తరువాయి..

ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలన ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు. ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు. రష్యా నుంచి



కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం అని గ్రీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది. మేం వారికి విక్రయించే దానికంటే.. భారత్ మాకు అమ్మేవే ఎక్కువ. అయితే, రష్యా చమురును కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌పై యుద్ధానికి పుతిన్‌కు న్యూఢిల్లీ వనరులను అందించినట్లవుతోంది. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చింది. అయితే, టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ఆ దేశం గొప్ప డీల్ చేసుకుంటోందని గ్రీర్ వెల్లడించారు. దీనిని బట్టి మెల్లగా వాస్తవాలను ట్రంప్ బృందం గుర్తిస్తోందని తెలుస్తోంది.

# కుదిరిన సయోధ్య..

మొదటిపేజీ తరువాయి..

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం



పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడిందన్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశం ఇచ్చారని... పార్టీ లైన్ దాటే వ్యక్తిని కానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నేను ఆ మాట అనకపోయినా క్షమాపణలు చెబుతున్నా. పత్రికా కథనాలతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నా. మంత్రి అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు. కాంగ్రెస్ నేతలమంతా సామాజిక న్యాయం కోసం పని చేస్తాం అని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నట్లుగా వ్యాఖ్యలు సోషల్‌మీడియా లో రావడం.. వాటిపై లక్ష్మణ్‌కుమార్ ఓ వీడియో విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. తనపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారని, మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని అందులో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు మంత్రుల మధ్య ఉన్న విభేదాలు.. ఇప్పుడు బహిర్గతమయ్యాయన్న చర్చ జరిగింది. తాజాగా బుధవారం మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్య నేతల చొరవతో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. దీంతో పార్టీలో ఐక్యతను రక్షించేందుకు సంకేతం ఇచ్చారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అడ్లూరి లక్ష్మణ్ ఇబ్బంది పడ్డారు. అందుకే భేషరతుగా క్షమాపణ చెప్పడం జరిగింది. అన్ని విషయాలు కుటుంబ సంబంధ సమస్యలుగా మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ఈ సమస్యను ఇంతటితో ముగించాలనే కోరుతున్నాను అని స్పష్టం చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పని చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967